
కీర్తనలు

# పాండురంగ బృందావన సంకీర్తనలు



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

## http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

ఓం

శ్రీ పరబ్రహ్మణేనమః

# శ్రీ పాండురంగ బృందావన సంకీర్తనలు

గ్రంథకర్త :

శ్రీ పండరీ భక్త,

ఎ. నారాయణ దాసు,

తాడిపత్రి.


ప్రకాశకులు :

ఎస్.వి.గోపాల్ అండ్ కో.,

నెం.18,గోపాలపురం, 8-వ వీధి,

మదరాసు-600 086.



(రిజిష్టర్డు కాఫీరైట్)

# కీ ర్త న లు

# వి ష య సూ చి క


| నెం. | | పేజి. | నెం. | | పేజి. |
|---|---|---|---|---|---|
| 1. | శ్రీగణనాయక | 19 | 22. | రంగుజండాలభజన | 31 |
| 2. | గణనాయకా | 20 | 23. | ధ్వజముబట్టండి | 32 |
| 3. | సద్గురుప్రార్థన | | 24. | అదిగోచూడుడి | 33 |
| 4. | గురుమహారాజ్ | 21 | 25. | భక్తివైకుంఠమనె | |
| 5. | రంగరార | 22 | 26. | హరేఅనంతా | 34 |
| 6. | రంగారంగా | | 27. | ఇలలోకలియుగే | |
| 7. | ఇదేమంచిసమయము | 23 | 28. | కోటియంత్రఋషి | 35 |
| 8. | నామావళి | | 29. | పారిరారా | |
| 9. | మంటపలమున | 24 | 30. | పండరిక్షేత్రము | 36 |
| 10. | జ్ఞానేశ్వరి | | 31. | భక్తులారా | |
| 11. | శ్రీపండరిభజనలు | 25 | 32. | పండరీకజండా | 37 |
| 12. | పండరిపురిలో | | 33. | జండాచడాతె | |
| 13. | పండారినాథ | 26 | 34. | ధ్వజమెళ్ళిపోతున్నదో | |
| 14. | తండ్రులారా | | 35. | పరమభక్తులారా | 38 |
| 15. | నామావళి | 27 | 36. | భక్తులారా సాధులారా | |
| 16. | ఓభక్తులార | | 37. | చెలోచెలోభాయ్ | |
| 17. | చెలోభాయి | 28 | 38. | జాతేహై | 39 |
| 18. | ఎత్తండిపండారిజండ | | 39. | ఏడనున్నదో | |
| 19. | అబ్బయెంతదూరము | 29 | 40. | ఎంతదూరమో | |
| 20. | శ్రీరంగనిక్షేత్రములో | | 41. | ఏదయ్యాపండరిదారి | 40 |
| 21. | గురుశిష్యసంవాదం | 30 | 42. | ఇదియేనపండరి | |

| నెం. | | పేజి |
|---|---|---|
| 43. | ఇదేగదా యిదే | 41 |
| 44. | నామావళి | |
| 45. | పురము జూడండి | 42 |
| 46. | పాండురంగ | |
| 47. | ఇదేకదా పండరీపురం | |
| 48. | నామావళి | 43 |
| 49. | నవనీతచోర | |
| 50. | కృష్ణాకరుణాలోల | 44 |
| 51. | మురళీలోల | |
| 52. | మురళీకృష్ణ | |
| 53. | మాధవమురాహరె | 45 |
| 54. | క్రిష్ణారామ | |
| 55. | భక్తులపాలి | 46 |
| 56. | గోపాలనంద | |
| 57. | మోహనమురళీ | |
| 58. | కపటనాటకసూత్ర | 47 |
| 59. | రాధారమణ | |
| 60. | వీరహనుమంత | 48 |
| 61. | నిజముగా జగతిలో | 49 |
| 62. | అబలులమయ్యా | 50 |
| 63. | శ్రీరంగనాథ | |
| 64. | నిన్ను బాసి | 51 |
| 65. | మాధవరాధాలోల | |
| 66. | ధీరనరహరిరూపా | 52 |
| 67. | నందనందగోకుల | |

| నెం. | | పేజి. |
|---|---|---|
| 68. | ఎవరుయిస్తురనిసాదము | |
| 69. | అమ్మానన్నుబ్రోవుమా | 53 |
| 70. | క్రిష్ణలీలలు | 54 |
| | ఆకతే ఆకతే | 57 |
| 71. | కాళింగివద్దకుపోవద్దురా | 58 |
| 72. | జన్మలియారె | |
| 73. | గోవులక్షీరమూ | |
| 74. | వ్రేపల్లెవాడలో గోవర్ధన | 59 |
| 75. | ఓరంగభక్తులార | |
| 76. | భక్తులారా మన | 60 |
| 77. | నందనంద గోకులనడి | |
| 78. | ఇదేమంచి సమయము | |
| 79. | ఏలరారంగా | 61 |
| 80. | నను వేగబ్రోవనయ్యా | |
| 81. | పతితపావనా | |
| 82. | పండరిపురవాస | 62 |
| 83. | పరమదయాకర | |
| 84. | చెలో పండరీశ | 63 |
| 85. | నిన్నే నమ్మినారా | |
| 86. | రారారంగ | |
| 87. | విఠలరారా | 64 |
| 88. | ఎక్కడజూచిన | |
| 89. | మమ్ము బ్రోవరావ | |
| 90. | గోపాలనంద | 65 |
| 91. | ఏడనున్నాడో | |

| నెం. | | పేజి. |
|---|---|---|
| 92. | అబితుమె | |
| 93. | ప్రభుతేరా | 66 |
| 94. | రంగరంగరంగ | |
| 95. | విఠలావిఠలా | |
| 96. | హరినారాయణ | 67 |
| 97. | నీకె తగురా | |
| 98. | నీలమేఘశ్యామ | |
| 99. | నందనందన | 68 |
| 100. | రాధేగోవింద | |
| 101. | నన్నుబ్రోవరా | 69 |
| 102. | బృందావనమున | |
| 103. | ప్రణుతింతునయ్య | |
| 104. | శ్రీరంగనామావళి | 70 |
| 105. | రాధేగోవింద | |
| 106. | గోపబాలులార | 71 |
| 107. | గోపాలనిన్ను | |
| 108. | విఠాలబోలో | 72 |
| 109. | గోపాలభక్తులెంట | |
| 110. | ఆనందహరె | 73 |
| 111. | రంగనీమహిమ | |
| 112. | మీపాదమేగతి | 74 |
| 113. | పండరినాథా | |
| 114. | సమయమురారా | |
| 115. | పండరినాథ | |
| 116. | హరినామస్మరణ | 75 |
| 117. | దీనినమ్మలేదన్నా | |
| 118. | దాం తెలియనీ | |
| 119. | దదిమర్దన | 76 |
| 120. | పండారిరిక | |
| 121. | దండకం | |
| 122. | ఆనందాకుశై | 77 |
| 123. | మంగళహారతి | 78 |
| 124. | లాలిపాట | |
| 125. | మేలుకొలుపు | 79 |


గద్య

సంపూర్ణము

ఓం

శ్రీ పాండురంగ ప్రసన్నం

# వందన పూర్వకముగా విజ్ఞాపన

శ్రీమదఖిలాండకోటిబ్రహ్మాండ నాయకుండైన పండరి విఠలస్వామి సుందర చరణారవిందము లమితభక్తిచే భజించు భక్త రత్నములగు మహనీయుల పాదధూళికై సాష్టాంగ వందనములు సమర్పించి విన్నవించు విజ్ఞాపన యేమన, సర్వ లోకాధారుండగు శ్రీ పండరి క్షేత్రరంగని పాండురంగ బృందావన సంకీర్తనలుగల యీచిన్నగ్రంథమును రచియింపం బూనుకొంటిని. భక్తాగ్రేసరులారా! శ్రీమత్ భరతఖండమున వేదవైదిక గ్రంథములందు సజ్జనులకొరకై విస్తరించి వర్ణింపబడి, పండిత పామరులకు పరమమైన ఇహపరసాధన క్షేత్రమై, శ్రీవైకుంఠంబనెడి పండరీ క్షేత్రనాథుని కృపచేతను, పూర్వ పుణ్య బలిమిచే నానావిధ దైవకైంకర్యములను చేయుచు, అనేక మహాత్ముల సందర్శనమున శ్రీ పండరీక్షేత్ర విఠలేశ్వరుని దర్శనమును అనుభవించి, సకాలమున యథోచితబుద్ధి పరిపాకము పొంది పండరీ భజనానందపరుడనై పండరీభక్తుల పాదసేవ ప్రియుడనై, పామరులకొరకు రచియింపబడి యీ గ్రంథమందు తప్పులున్న మన్నించవలయు నని పండితోత్తములను, పండరీ భజన భక్తులను, కవిపుంగవులనూ సర్వ కాల సర్వావస్థలయందు ప్రార్థించుచున్నాడను. ఇందులో ద్రావిడభాషలోనుండబడిన 4, 5 కీర్తనలు ఏమహనీయులు రచియించినవో అవిమాత్ర మిందులో ముద్రించడమైనది.

అవి రచియించిన భాగవతోత్తముల దివ్యపాదార విందము లను నా హృదయ కమలములందు నిలుపుకొని, వాటిని ఈ గ్రంథమున చేర్చితిని. ఈ గ్రంథములో గణ యతి ప్రాసలక్షణ ములు చాలతప్పులుండును. నాకు కవిత విద్యలయందు బొత్తిగ అనుభవము లేనిదానివల్ల పెద్దలచే సవరించకనే ప్రకటించి నందుకు, నాయందు పుత్రవాత్సల్యముంచి క్షమించ ప్రార్థన.

(భక్తులారా)

సీ॥ బాల్యప్రాయమునందు పాఠశాలలకేగి
శ్రద్ధతో విద్యలు నేర్చియెరుగ
భాగవత భారతా గీత శాస్త్రంబులు
భక్తితో నెప్పుడైన చూచియెరుగ
వ్యాకరణ అమరముల్ వాక్కుశుద్ధితో నేను
అవనిలో నెన్నడు చదివి యెరుగ
కాకీ కూకే కాగుణితము లేకాని
కవి చమత్కృతి విద్య నేర్చి యెరుగ

గీ॥ పుడమి పెద్దల సేవలు చేసి యెరుగ
భక్తివైరాగ్య వ్రతములు సలిపి యెరుగ
బ్రహ్మవేత్తలార వేదవేత్తలార
నమస్కృతులు జేయుచున్నాడ మీ పాదములకు॥

సీ॥ మాయమాటలు నేర్చి మగువలతోగూడి
కామాతురుండనై గంటి మాయ
వ్యాపారవృత్తిచే బాల్యమోహము జెంది
ఋణబాధచే నేను గంటిమాయ

మద్యపానము నేర్చి మనసు నిలకడలేక
ద్రవ్యహీనుండనై గంటిమాయ
టక్కుమాటలునేర్చి నిక్కుచు నీల్గుచు
దేశభ్రష్టుండనై గంటిమాయ

గీ॥ ఇంత కాలంబు దనుక నేనెట్లొ విధిని
గడిపి తద్దోష పరిహారమెంచి యికను
రంగ భజనంబె ముక్తికి పాడియనుచు
శరణుజొచ్చితి మాంపాహి యనుచు నిన్ను ॥

తల్లితండ్రులారా! నేను ఈదక్కన్ దేశములోని తాడిపత్రి పురవాసుడై యున్న, అనిమిగారి నారాయణస్వామిని అయిన నేను సర్వజనులకు తెలిసిన వాడనేకాని క్రొత్త వాడనుకాను. నేను అనవరతము భక్తవినోదపరుడను. నాకు నిజముగ శ్రీ పాండురంగడే తండ్రి యనిన్నీ, నిజముగా నా తల్లియే రుక్మిణిదేవి యనిన్నీ, శ్రీ పాండురంగని భజనచేయు భక్తులే నాప్రియ బంధువులనిన్ని, శ్రీ పండరీ భజనబృందమే బ్రహ్మానంద పరమపదమనిన్ని పూర్ణముగా సంకల్పించుకొని శ్రీ పాండురంగస్వాములగూర్చి సర్వకాల సర్వావస్థలయందు ప్రార్థించుచున్నాను.

క॥ దండము కేశవరాయా
దండము ఆచార్యవర్య దండము నీకున్
దండము సద్గురురాయా
దండము నీ పాదములకు దండము జేతున్॥

మ. రా. రా. శ్రీ భాగవత రత్నమగు
పండరీభక్త ఎ. నారాయణదాసుగారికి,
కడపజిల్లా కమలాపుర మార్యవైశ్య సభవారు

## సమర్పించిన సన్మాన పత్రము

సీ॥ తతసంపదుజ్జ్వల తాడిపత్రీపుర
మున శేషమాంబకు జననమంది
యనువుగానొజ్జల కనయంబుశుశ్రూష
వెలయించియుచితవగా విద్యగరచి
నేర్చినవిద్యను నెఱజాణవై పాఠ
శాలను శాలుర కోలిగఱపి
చిత్రలేఖన కళాశీలుండవై కొంత
తడవెంతో నెమ్మితోఁగడపి పిదప

తే-గీ॥ విత్తమార్జింప నిల వేఱువృత్తిలేక
మానుగావైశ్యవృత్తియే మాన్యమనుచు
తడయకను దాని నొకకొంత తడవునెఱపి
గణ్యుఁడగు నీకు శుభములు గలుగుగాక ॥

సీ॥ పుడమిపైఁ బుట్టియుఁ బుణ్యంబుఁగనలేని
పుట్టుక యదియేటి పుట్టుకనుచు
నార్యులుపల్కెడు నాచారవచనంబు
మానుగామదినిల్పి మహిమమించి
బీదలదరిఁజేర్చి పెండ్లిండ్ల గావించి
మాన్యుఁడవని పేరు మహినిగాంచి

దేశంబులనుజొచ్చి తేజరిల్లగ నందు
భజనసంఘంబులఁ బాదుకొల్పి

తే.గీ. పాండురంగని భజనంబె పాడి యనుచు
నిటకు జనుదెంచి యియ్యూరినీవు భక్తి
పటిమ వెదఁజల్లి మము భక్తిపరుల జేయు
నట్టి మిము మేము పొగడంగ నలవియగునె॥

తే.గీ. అయ్య! మీయయ్యగారిడ్డ యాఖ్యమహిమ
రిత్తవోవునె దీనుల నేర్తుగాక
మాకు మీచేయు నుపకృతి మఱవనగునె
చిరతరస్థాయికీర్తిని జెందుదీవు॥

ఉ. చెన్నుగ మౌని పుంగవులు చేరి భజింపగ వారిదృష్టికిం
బన్నగఁ జిక్కనట్టి పరమాత్ముఁడు భక్తులపాలివాడు నా
పన్నులఁ బ్రోచువాడు నిరుపాధిక ప్రేమదలిర్చువాడు సం
పన్నునిజేయుఁగాత నినుఁ బంకజనాభుడు నారనాహ్వయా॥

ఆ.వె. నలినలోచనుండు "నారాయణస్వామి"
కతులయశము లిచ్చి యాదరింప
వలయు ననుచు నార్యవైశ్య సంఘమ్ములో
సభికులెల్ల నిన్ను సన్నుతింత్రు శ్రీ. శ్రీ. శ్రీ.

ఇట్లు బుధజనవిధేయులు,
ఆర్యవైశ్య భజనసమాజంవారు
1-4-31 కమలాపురం.

భ క్త క ళా వ తం స

మ॥ రా॥ రా॥ శ్రీ॥ శ్రీ పండరీభ క్త

ఎ. నారాయణదాసుగారికి

## సమర్పించిన సన్మాన పత్రము

సీ॥ శ్రీపండరిపురేశ చిరతరకరుణా క
టాక్ష వీక్షణల బెంపొందె నెద్ది
భక్తానందకరుఁడగు నారాయణస్వామి
కవితావిలాసంబుగాంచె నెద్ది
నిరుపమసద్యశో భరితులౌ గాయకా
గ్రణుల నేస్తంబును గనియ నెద్ది
కాంతామతల్లి కానంద భక్తికళా వి
నోదసంజనిత సమోదమెద్ది

గీ॥ వీరి శృంగార భయరౌద్ర విస్మయాది
రసభరితమైన భజనరంగ మెద్ది
అద్దియసమాన దివ్య విఖ్యాతిగాంచి
ధరణివర్ధిల్లు నాచంద్రతారకముగ॥

చం॥ పటుమతిచిత్తవింపదగు పర్వతసంఘము లేని తావకీ
స్ఫుటభజనానుకూలగతిఁ జూచిన విన్నజలప్రవాహమై
తటుకున బారు నీరసిక తత్పరుచిత్తములన్న మొత్తమై
కటుకెఱుఁగంగ లేనివియు గర్జటచిత్రమే గాయకాగ్రణీ

సీ॥ తావకభక్తి విద్యాప్రౌఢి నాలింప
సర్వగర్వంబును బాయుచున్న

తా జేయుచుండిన భక్తిగీతమువిన్న
మెందు చింతలు మోసలెత్తుకున్న
మీదివ్య ముఖబింబమునుగాంచి మునినైన
కఠినమౌ తపమును గాంచకున్న
మీరు చెప్పెడిభక్తి రసవాక్యములు విన్న
చుట్టులోపల నీరు పుట్టుకున్న

గీ॥ మీరు నేర్పిన నాట్యవిఖ్యాతిగన్న
నారదుండైన జెంగటన్ చేరకున్న
అరెరె, మీవాక్యమున కర్థమరయరాదు
ధైర్యగుణసాంద్ర, నారాయణాఖ్యసాంద్ర॥

సీ॥ భాషాభిమానివై పలుగ్రామములయందు
భజనబృందము వృద్ధిపరచినావు
బీదసాదలఁగన్న బిడ్డలచందాన
గాంచి కూరిమిని పోషించినావు
రంగకూటక విహారాలయముఁ బ్రతిష్ఠించు
టల యుపకృతి నీవు దెల్పినావు
ఆంధ్ర హిందీ ద్రవిడహూణాది భాషల
నేర్చియు పాటల వ్రాసినావు

గీ॥ గురువతంసమ పొగడ మాతరమెయగునె
తాము జూపినదానిని మరువనగునె
మిమ్ము బొగడను వ్రాయ శక్తులముకాము
దండమర్పించెదము మీకు దయనుగొనుడి॥

కీర్తిశేషులయిన శేషమ్మగారు

సీ॥ నిరుపమసత్యశో భరితులౌ తనయుల
 వీడిపోనెటు పాదమూడెనమ్మ
కనుసన్నలమెలంగు వనితాతతిని డించి
 పోవగానెటుబుద్ధి పుట్టెనమ్మ
ఘనతరభక్తి సంపదవృద్ధిగాంచియు
 నురియుచుండక యెటులరిగితమ్మ
తమవారిభక్తి సదాచార చర్యంబు
 సురనాథులకుజెప్ప నరిగితమ్మ

గీ॥ తల్లిస్వర్లోక దివ్యసంస్థానవిభవ
విక్రమంబుల గనుగొను వేళ మమ్ము
మరువకుండుమ తావకాత్మకు హాయుండు
శాంతినిడుగాత శేషమ్మ సాధుచరిత॥

ఇట్లు తమ పాదధూళియగు,
(శ్రీ) పండరీబాలభక్త భజన సమాజంవారు, కడప.

ఓం

# శ్రీ రుక్మిణీ పాండురంగ ప్రసన్నం

ఈ పుస్తకములోని కీర్తనలు భజనచేయ దలచుకొన్న వారు ముఖ్యముగా గమనించవలసిన పద్ధతులు.

పండరీభజన చేయదలచినవారు కేవలం శాంతిస్వభావము గలిగి శాంతమే మనకు మోక్షబిరుదుగాన, రాగద్వేషములు మానుకొని నిండు ఓర్పుతో, మనలోనున్న ఉద్రేకమును తగ్గించి భజనభక్తులను ఎవరైన నిందించి దూషించినను, దుర్భాషలాడినను, ఎన్ని నెపములు వచ్చినను యిది అంతయు సకలలోకాధారుండగు, శ్రీ పాండురంగని మాయా మహిమ యని నమ్మి, వారికి సాష్టాంగ దండప్రమాణంబులు సమర్పించవలయును కాని, మరి విసుకు బదులు వారిని దూషించి పాపపరంపరములను పెంచుకొనకూడదు.

పండరీ బృందావనము ప్రారంభించకమునుపే చంద్రభాగ గంగాభవానికి జై అని సంకల్పించుకుంటూ స్నానము జేసి పండరీ విఠలనామ శబ్దములతో శ్రీచూర్ణముకాని గోపీ కాని ముఖమునందు అలంకరించుకొని, యేదైనా మడిపంచ కట్టుకొని నడుముకు మడిగుడ్డ చుట్టుకొని భక్తబృందములోచేరి, ఒక కుర్చీపైన కాని లేక యెత్తయిన స్థలమందుగాని శ్రీపాండురంగని పటమునుంచి జ్యోతిని వెలిగించి, కావిరంగుల పెద్ద ధ్వజము రంగనిపేరుతో మధ్యస్థాపించి భక్తులందరు చకోరాకారముగా పటముచుట్టు ఆసనంవేసి కూర్చొని పాండురంగ

ప్రభుకి జై జ్ఞానదేవు తుకారాం అనిన్నీ, నమోపుండరీక వరద హరి విటల్ అని మీకంఠనాదము కొద్ది జై జై ధ్వనులుచేసి, పుస్తకములో నున్న ప్రకారం పాడుకొనవలయును. ఏ కీర్తన పాడినప్పటికిన్నీ మెక్కువగా కీర్తనలలోనున్న అర్థభావములనే భావమందుంచుకొని యొకరితొకరు మాటలాడుకొనకుండా విధేయతగలిగి తాళశబ్దముల నాదబ్రహ్మము పుట్టించుతూ అందరు లేచి బృందావనము ఆడవలసినప్పుడుపటమునకుసాష్టాంగదండము సమర్పించి మీమీ పెద్దవారు ఎవరైన అచట నుండినవారికి దండము సమర్పించి, మేము పండరీ క్షేత్రమునకు వెళ్లుచున్నామనే సంకల్పము మనస్సులో నుంచుకొని, ప్రతి భక్తుడునొక్కొక్క కావిరంగుజండాను కరములందలంకరించుకొని కాలికి గజ్జెలను కట్టుకొని మరి బంతివలె నిలబడవలెను. తుక్కారాముల ధ్వజము పెద్దలవల్ల అధికారము లేనిదే, పెద్ద ధ్వజము పలకలు చేతపట్టుకొని, భక్తులారా మీరూ రంఛీ అనే పాట పాడరాదు. అధికారంవుంటె పాడవచ్చును. అధికారం పొందనివాండ్లు చిన్నజండాను చేతపట్టుకొని భక్తులారా అనుకీర్తనను పాడుకుంటూ బంతి తిరుగవలయును. పుస్తకములోనున్న వరుసప్రకారం కీర్తనలు పాడుకుంటూ ఇదేకదా యిదేకదా అనుపాట పాడినప్పుడు ఇదేకదా యిదేకదా మన చంద్రభాగ తీర్థంబిదేకదా అని అందరు కూర్చొని చంద్రభాగ గంగానదిలో స్నానం చేయునట్లు భావసంపుంచి స్నానము చేయునట్లు అభినయించవలయును. మరి చందనము గంధము భజనభక్తులకు ఇచ్చి అందరు అలంకరించుకొని నిష్ఠతో రంగదేవుని ప్రార్థించి చేతులు జోడించి ఊర్ధ్వదృష్టియుంచి నిశ్శబ్దముగా 5 నిమిషములు ఆసనంవేసికూర్చొని పండరీపురం

చేరి విఠలునిదర్శనం చేయుచున్నామని పాండురంగని దివ్య మంగళవిగ్రహమును భ్రూమధ్యమందు దృష్టి నిలుపుకొని సేవించుకుంటూ బ్రహ్మానందము జెంది, స్వామిని సేవించినాము, ఇక రంగస్వామిని గూర్చి ప్రార్థనలతో నృత్యముచేసి స్వామికి మనయందు కృపగలిగేలాగున చేయవలెనని కీర్తనలు వరుస ప్రకారం మీ యిష్టానుసారముగా కోలాటాలుగాని గొబ్బి యాటలుకాని బిల్‌గుడు ఆటలతోకాని మీ మీ శక్తికొలది పాడుకొని ఆడుకొని ఆఖరుకు దండకము చెప్పి ఆనందకుజై బ్రహ్మానందకుజై అను కీర్తనపాడి మంగళహారతి యివ్వవల యును. భగవంతునియందు ప్రేమయుంచి ఆయనను సేవించు టచే ముక్తియనిపేరు. భగవద్విషయమును వినుటయును కను టయును పూజ కైంకర్యములను సలుపుటయును వీటిలో దేనిని ప్రీతితో జరిగించినను అదియే భక్తియనబడునుగాని తర్కములు రాగద్వేషములు పెట్టుకొని ప్రజలమెప్పుకు భజన అని పేరుపెట్టి భజియించిన సార్థకములేదు. భక్తివలన భగ వత్కటాక్షమువలన ఇహపరములు రెంటియందును శాశ్వతా నందసుఖము లభించును. భగవంతునిపైన భక్తి యుంచక డాంబికములచేతను తమాషాలచేతను చేసే భజన దుఃఖము సిద్ధించును. కాన పండరీభజన భక్తులగు పుణ్యమూర్తులారా! యెల్లప్పటికి దైవచింతనలలోనుండి దైవకృపకు పాత్రులయి నన్నానందింప జేయుదురని తమ పాదధూళిని నాశిరమునందు ధరించుకొని ప్రార్థించుచున్నాను.

ఇట్లు,

భక్తుల పాదసేవకుడు, పండరీభక్త ఎ. నారాయణదాసు.

ఓం

శ్రీ రుక్మిణీ పాండురంగ ప్రసన్నం

# శ్రీ పాండురంగ

# బృందావన సంకీర్తనలు

---

శ్రీ కలియుగ ధర్మకోటి యంత్ర మహాఋషిస్వామికి జై
శ్రీ పండరీ పాండురంగస్వామికి జై
శ్రీ లక్ష్మీ నారసింహస్వామికి జై
శ్రీ తిరుపతి వెంకటాచలపతిస్వామికి జై
శ్రీ గండి వీరాంజనేయస్వామికి జై
శ్రీ సీతా రామాంజనేయస్వామికి జై
శ్రీ పుండరీక పురందరస్వామికి జై
శ్రీ జ్ఞానదేవ తుకారామస్వామికి జై
శ్రీ పండరీభక్త పాదధూళికి జై
శ్రీ పరమభాగవత పాదధూళికి జై

## 1. గణపతి ప్రార్థన

శ్రీగణనాయక శ్రీగణనాయక॥ శ్రీగౌరీపుత్రా॥శ్రీ॥
శ్రీగణనాయకా ॥శ్రీ॥

మూషకవాహన నమోస్తుతే॥మునిజనవందిత నమో
నమో ॥శ్రీ॥

దేవదేవ నీదివ్య పదంబుల ॥ ధ్యానించివేడెద సతత
మునీ ॥శ్రీ॥

కడపపురీశా గణేశ ఈశా॥పుడమి నారాయణదాసుని

## 2. నామావళి

గణనాయకా గణనాయకా॥ విఘ్నవినాయక గణనాయకా॥ ఏకదంతనా గణనాయకా ఏకనిరంజన ॥గ॥ శంకర తనయా గణనాయకా శంకుశధర గణనాయకా ॥గ॥

3 వ కాలం

| | |
|---|---|
| ఏకదంతకా | గణనాయకా॥ |
| విఘ్నవినాయక | ,, |
| ఏకనిరంజన | ,, |
| శంకరతనయా | ,, |
| అంకుశధర | ,, |
| మూషకవాహన | ,, |
| గౌరీపుత్ర | ,, |
| మునిజనవందిత | ,, |
| పార్వతిపుత్రా | ,, |
| కుబ్జరూపదేవ | ,, |
| భానుకోటితేజా | ,, |
| శ్రీమద్గణేశా | ,, |

## 3. సద్గురు ప్రార్థన శంకరాభరణము - ఏకతాళం

శ్రీగురురాయా శ్రీగురురాయా పరమాచార్య వందనం ॥శ్రీ॥ దత్తాత్రేయభవ శరణం॥దత్తనాథసుమ శరణం॥దిగంబర రాయా వందనం ॥శ్రీ॥ ప్రేమానందగురు యోగానందగురు బ్రహ్మానందగురు వందనం ॥శ్రీ॥ జగన్నాథాచార్య గురు నిజ కేశవాచార్యగురు భట్టరాచార్యగురూ వందనం ॥శ్రీ॥ నారా

యణదాసపోషా నరజన్మశరీర వేషా ♦ కడపపురీ వాసకపోషా వందనం ॥శ్రీ॥

| | |
|---|---|
| భట్టరాచార్య | వందనం |
| కేశవాచార్య | ,, |
| జగన్నాథ | ,, |
| అవధూతరామ | ,, |
| అమ్మాయమ్మగురు | ,, |
| శేషమాంబ | ,, |
| యోగానంద | ,, |
| బ్రహ్మానంద | ,, |
| రామానంద | ,, |

పరమాచార్య వందనం

## 4. నామావళి

గురుమహారాజ్ గురుజై జై భట్టర దేవసద్గురూ జై జై ॥గు॥ పరాశర భట్టరగురూ జై జై ♦పరమహంస సద్గురూ జై జై ॥గు॥ గురుమహారాజ్ గురుజై జై ♦ నామదేవసద్గురూ ॥గు॥ జ్ఞాన దేవసద్గురు జై జై ♦ తుకారామ సద్గురూ ॥గు॥ పుండరీక సద్గురు జై జై ♦పురందరదాస సద్గురూ జై జై ♦చవుకమేల సద్గురు జై జై చాంగదేవ సద్గురు జై జై ♦ ఏకనాథ సద్గురు జై జై ♦ ఘోరకనాథ సద్గురు జై జై॥

## 4. కాలుము

| | |
|---|---|
| గురుమహారాజ్ | గురూజై జై |
| గురుమహారాజ్ | ,, |

| | |
|---|---|
| గురుమహారాజ్ | వందనం |
| గురుమహారాజ్ | ,, |
| గురుమహారాజ్ | ,, |

### ఇష్టదైవతా ప్రార్థన

### 5. సురట ఏకతాళం

రంగరారా పండరినాథరారా ♦ పండరిభక్తుల మొరాలకించి వేగరారా ॥రంగ॥

అందమయిన చంద్రభాగలో ఆడుచున్నావా ♦ నీవు పాడుచున్నావా ♦ బృందావన భజనలకొరకై వేచియున్నావా ॥రంగా॥ గోపాలపురములో గొబ్బియాట లాడుచున్నావా ♦ వడిబడినిలచియున్నావా వసుధలో సక్కూబాయికొరకై వేచియున్నావా ॥రంగా॥ పుండరీకుని కొరకై పండరిపురిలో నున్నావా॥ తుకారాములకొరకై దివిపురిలో నున్నావా ॥రం॥ పుడమిలో నారాయణదాసుని కొరకై కడపలో నున్నావా నీవు కదలకయున్నావా ♦ కడప పురంబున సన్నిధికొరకై కాచియున్నావా ॥రం॥

### 6. (నామావళి)

| | |
|---|---|
| రంగా రంగా | పాండురంగా |
| కావేటి రంగా | ,, |
| కస్తూరి రంగా | ,, |
| కల్యాణ రంగా | ,, |
| పండరి రంగా | ,, |
| గోపాల రంగా | ,, |

| | |
|---|---|
| గోవింద రంగా | పాండురంగా |
| ఆలూరి రంగా | ,, |
| నెల్లూరి రంగా | ,, |
| ద్వారక రంగా | ,, |

## 7. వీరాంజనేయస్తుతి

ఇదేమంచి సమయమురారా అంజనీపుత్రా ॥ఇ॥ ఆశ చేత నిన్నాశించినామురా మోసముచేయక హేధీర ॥ఇ॥ కన్న తండ్రి రారా నా కాంక్షలుదీర్చవేరా ♦ కల్లగాదు నన్నుగావ కఠినమింతయేలర హనుమా ॥ఇ॥ నిజముగ నీకన్న నిజదేవుడు లేడు గదన్నా ♦ నిక్రముగను నన్నుబ్రోవ సమయమిదే హనుమన్నా ॥ఇ॥ హేవీర సంజీవిరాయా ♦ హేధీరా మారుతిరాయా కానలేము నీదుమాయ ఘటికాద్రిహనుమంతరాయా ॥ఇ॥ సమయము భయముతోడ నిన్ను నమ్మిగొల్చువాడా ♦ నారాయణుడనువాడా ♦ కడపపురిలో వెలుగువాడా ॥ఇ॥

## 8. నామావళి

| | |
|---|---|
| అంజనిపుత్రా | హనుమా హనుమా |
| వీరాంజనేయా | ,, |
| దోశంగిధీర | ,, |
| సంజీవిరాయా | ,, |
| మారుతిరాయా | ,, |
| భీకరరూపా | ,, |
| వాయునందన | ,, |
| రాక్షసమర్దన | ,, |
| కలియుగమూర్తి | ,, |

9. (పండరీక్షేత్రం భక్తులగూడుక అనేమాదిరి)

మండలమున (శ్రీ) పండరి పురములో రంగనిజూచే దెన్నటికో♦పండరిభక్తుల పాదధూళికై ప్రార్థన జేసే దెన్నటికో ॥మ॥ పండరివిఠలా హేవిఠలాయని పండరి జేరే దెన్నటికో♦ పుండరీకుని అండ జేరి మరి దండిగ వేడే దెన్నటికో ॥మ॥ క్షేత్ర తీర్థమను చంద్రభాగలో స్నానమాడేదిక నెన్నటికో ♦ చొక మేళుని సన్నిధి జేరి చేరిభజించే దెన్నటికో ॥మ॥ గోపాలపుర మున గోపాలకృష్ణుని కోరిభజించే దెన్నటికో ♦ జ్ఞాన దేవ (శ్రీ) తుక్కారాముల గానము జేసే దెన్నటికో ॥మ॥ కడప పురం బున రంగనిసన్నిధి కుదురుగనిలిచే దెన్నటికో ♦ మహి నారా యణదాసుడు దెలిపిన మహిమల జూచే దెన్నటికో ॥మ॥

10. నామావళి

జ్ఞానేశ్వరీ మావులీ♦జ్ఞాన దేవ మావులీ♦తుకారాం జ్ఞాన దేవమావులీ ♦ తుక్కారాం నామ దేవ మావులీ తుక్కారాం ॥జ్ఞా॥ నివృత్తిజ్ఞాన దేవ సోపానముక్తాభాయి ♦ ఏకనాథ నామ దేవ తుక్కారాం ॥జ్ఞా॥ రంగేశ్వరా యీశ్వరా రంగరాయ (శ్రీ)హర సీతారాం ॥జ్ఞా॥ రంగ దేవ సీతారాం ♦ నామ దేవ సీతారాం ॥జ్ఞా॥

| | |
|---|---|
| నామ దేవ | తుక్కారాం |
| జ్ఞాన దేవ | ,, |
| చవుక మేళ | ,, |
| చాంగ దేవ | ,, |
| రంగరాయ. | ,, |

| | |
|---|---|
| రామరామ | సీతారాం |
| మారుతిరాయ | రామ్‌రామ్ |
| విఠోబరాయ | జయ్ జయ్ రాం |

11. (శ్రీ)పండరి భజనలకంటె భాగ్యము ♦ పృథివిలో మరియేది లేదుగదా♦పండరి విఠలుని భజియించితేమన♦పాప రాసులు తరుగుగదా॥(శ్రీ)॥ముక్తి దారికి మూలమయిన గురు♦ మంత్ర రహస్యము దొరకెగదా♦భక్తిచేతనే భజనజేయుమని♦ రంగడు ప్రేరేపించెగదా ॥(శ్రీ)॥ రంగనాథుల రంగవైభవము♦ చూడభాగ్య మిలకలిగెగదా ♦ రంగభక్తులా సేవజేయుటకు♦ రమ్యముతో లభియించెగదా॥(శ్రీ)॥పండరి చిరుతలు చేతనుబట్టి♦ భజించే భాగ్యము కలిగెగదా ♦ పండరిపురమనె వైకుంఠము నకు♦బోవు భాగ్యమిలకలిగెగదా॥(శ్రీ)॥ తంబుర తాళ మృదంగ నాదముల♦తాండవమాడుట కలిగెగదా ♦ మండలమున (శ్రీ) పండరి భజనలు♦తడయక ప్రబలము లాయెగదా ॥(శ్రీ)॥ భక్తి మార్గమున భజనలలోనే♦బ్రహ్మానందము దొరికెగదా♦భక్తి లేని నిజపాప కర్మల భ్రాంతిభక్తి యిక దెలిసెగదా ॥(శ్రీ)॥ కడపపురంబున పండరినాథుడు ♦ కదలక నిలిచియుండెగదా♦ దిక్కు నీవేయని నారాయణదాసుడు ♦ నమ్మికతో నటియించెగదా ॥(శ్రీ)॥

## 12. పీల్-ఏకతాళము

పండరిపురిలోనున్న రంగడు పండరిభజనలలో నుండు నయా♦దండిగాను శ్రీపండరిభక్తుల హృదయములోనే నుండు నయా ॥పం॥ మధురాపురిలోనున్న కృష్ణుడు అధముల చెంత నుండడయా ♦ గతినీవేయని నమ్మినవారికి సద్గతులు చూపుతు

నుండునయా ॥పం॥ అండపిండ బ్రహ్మాండమంతటను దండిగ నిండియుండునయా ♦ యిడాపింగళమధ్య గూటిలో వెలుగుతు తానేయుండునయా ॥పం॥ యమునా తీరములోన నాడిన యశోద బాలుడు రంగడయా ♦ యాదవకృష్ణాయని వేడితే పరుగులతో నిటువచ్చునయా ॥పం॥ కడపపురంబున కటిని హస్తుడయి కదలక నిలిచియుండునయా ♦ నారాయణదాసుని నమ్మటకొరకై నటనజూపుతూ నుండునయా ॥పం॥

## 13. నామావళి

పండరినాథ విఠలే శ్రీపాండురంగ విఠలే ॥పం॥ పుండరీకరంగవిఠలే పండరిరాజవిటలే ॥పం॥ ఆనందరంగవిటలే ॥పం॥ కావేటిరంగవిటలే కస్తూరిరంగవిటలే ॥పం॥ శ్రీరంగ విటలే యదువంశ రంగవిటలే ॥పం॥ కరుణాతరంగవిటలే కడపాపురీశ విటలే ॥పం॥ నందగోప విటలే నారాయణదాస విటలే ॥పం॥

## 14. జంఝూటి-త్రిసగతి-ఏకతాళం

తంద్రులారా రండీ మీరూ యిక తడయక పండరీకే పోవుదమూ తంద్రులారా తల్లులారా ఓ ధన్యులారా ఓ పుణ్యులారా ॥తం॥ పండరీపురామునకే పోవూదమూ మనము పుండరీక వరదూని సేవింతమూ ॥తం॥ నామదేవునీ నాదామృతరంగముతో నాట్యమాడి పండరీలో నిలచీనాడే ♦ జ్ఞానదేవ తుకారాముల కొరకూ విఠోబా కోరి పండరీక్షేత్రములో వెలసీనాడే ॥తం॥ ఇటుక రాతిపై కటినిహస్తు

డయి హరి పండరీలో నీటుగానే నిలచినాడే ♦ ఇలలోన కలి యుగా నైకుంఠము దేయని ఇందిరసమేతుడై నుండినాడే ॥తం॥ పండరీభక్తుల పావనమైన పండరియని భక్తులను బ్రోచుటకు నిలచినాడే♦పరమభక్తులారా ఓ పుణ్యులారా పండరీవిఠలయనీ పోవ్రాచమూ ॥తం॥ శ్రీకడపపురాములో రాజవీధిస్థానములో రమ్యముగ రంగడు నిలిచినాడే ♦ నారాయణదాసునీ కొరకై విఠోబా నరహరి సమేతుడై నుండినాడే ॥తం॥

## 15. నామావళి

| | |
|---|---|
| పండరి క్షేత్రమె | పోవుదమా |
| భక్తులతో చేరి | పోవుదమా |
| చంద్రభాగ తీరమే | చేరుదమా |
| పండరినాథుని | సేవింతమా |
| విఠలరంగా యని | పాడుదమా |
| రాధేగోవింద యని | ఆడూదమా |
| బృందావన ఆటలే | ఆడూదమా |
| పండరిలీలలే | ఆడూదమా |
| బ్రహ్మానందము జెంది | పాడూదమా |
| గోవిందభజేయని | భజియింతమా |

16. ఓ భక్తులారా లేలెండి♦శ్రీపండరిపురి వెడలండి♦ మన ధ్వజములు చేపట్టండి ♦ కరతాళములను గొట్టండి♦మీరు భక్తితో వెడలిరండీ♦మనరంగని సేవించండీ ॥ఓ॥ శ్రీ విఠలా యని నుడువండి♦శ్రీరంగమహిమ జూడండీ ♦ మరి కామబుద్ధి మానండీ♦కరముల జోడించండి♦కలిమాయకు లోబడకండి ॥ఓ॥

శ్రీరంగనాథుడే తండ్రి♦శ్రీరుక్మిణీదేవియే తల్లి♦శ్రీపండరిభజనలే పదవి ♦ వుండేదే రంగడు పృథివీ ♦వినవలె నాదు మనవి ॥ఓ॥ కాషాయిబట్ట గట్టండి♦క్రోధములను మానండి శ్రీరంగాయని నుడువండి♦మీరు రయమున లేచీరండీ ॥ఓ॥ శ్రీకడప రంగని గొలిచి♦కలిమాయదోవలనువిడిచి♦నారాయణదాసుని బిలిచి♦ గురుమంత్ర రహస్యము దలచి♦మీంతోడిభక్తులను బిలచీ॥ఓ॥

17. చెలోభాయి హామ్ పండరిజానా ♦ చంద్రభాగమె నహానా♦చంద్రభాగమె నహానా♦శ్రీహరి దరిశనలేనా శ్రీహరి దరిశనలేనా ♦ సక్కుభాయి దరిశనలేనా ॥చె॥ ఈటెక ఆసన్ వుప్పర్ ఖడాహై మాధవ హరిగోవిందా ॥చె॥ రాధారుక్మిణి భాయి సమేతా రచాతెహై హరి పండరినాథ్ ॥చె॥ భాను కోటి బ్రహ్మానందా భగవంతా ముకుందా ॥చె॥ దీనదయాకర దేవకినందన ♦ జ్ఞానలోలహరి జ్ఞానానందా ॥చె॥ రత్నకిరీట పీతాంబరధారీ ♦ మురళీధర గోవర్ధనధారీ శంఖచక్ర కోదండ ధారీ ♦ పండరిమేహై గోపాలహరీ ॥చె॥ గోపాలవిటల కడపా వాలా నారాయణకు బచానేవాలా ॥చె॥ కడపపురీ పండరి భక్తన్‌కు బచాయె గానవినోదాలాలో ॥చె॥

18. ఎత్తండి పండరిజండ జండా నెత్తండి భక్తితో నిండా పండరి పురంబులో ♦ పైకెగురుచుండే రంగుజండ ॥ఎ॥ తుకారాముడుపట్టె జండా యిది ♦ తులసీదాసుల రంగు జండా ♦ తంబూర తాళములతో తాండవా మాడించె జండా ॥ఎ॥ భక్తికి ప్రియమైనజండా యిది ముక్తికిదారిజూపెజండా♦ దీని శక్తిగానలేము ఇలమాయగుండా ॥ఎ॥ భక్త కబీరుపట్టె

జండా ♦ దీనిభద్రముగ పట్టండి నిష్టతోనిండా॥ పండరి భక్తుల నెల్ల పాలించె రంగుజండ ॥ఎ॥ పండరిలోనుండె జండాయిది పుండరీకుడుపట్టె జండా♦అందమయిన గోపురముపై ఆటలాడు చుండె జండా ॥ఎ॥ కడప పురముననుండె జండా దీనికరు ణతో బట్టండి ధైర్యమునిండా నారానాముడుపట్టె నాణె మయిన యీజండా ॥ఎ॥

19. అబ్బ యెంతదూరమో ఆపండరీపురము♦ఆపండరీ పురము ఆ పండరీపురము ॥అ॥ కరకురాళ్ళపైన కదల లేకు న్నాము♦కరుణకలుగునో లేదో కస్తూరి రంగనికి ॥అ॥ దాహము లధికమాయె దేహములు బడలిపోయె ♦ సాహసము లేదాయె ఆహారము లేదాయె ॥అ॥ చంద్రభాగ తీరమునకు చేరుదుమొ చేరలేమొ♦యిందిరా రమణునిజూడ భాగ్యము కలదో లేదో ॥అ॥ సక్కుబాయి క్షేత్రమనె గోపాలపురమునకు ♦ పరుగూన పరుగులతో చేరజాలమె మనము ॥అ॥ కడపాపురమునుండి కదలలేకున్నామె ♦ పుడమి నారాయణదాసుని పిలువలేకు న్నామె ॥అ॥

20. శ్రీరంగని క్షేత్రములో ♦ చంద్రభాగతీరములో♦ జలకమాడుడీ♦రంగని సేవజేయుడీ ॥శ్రీ॥ జపముజేయరండీ తప ములను జేయరండీ♦జయజయ విఠలయని భజియించరండీ॥శ్రీ॥ గోవర్ధనధరుడుండే గోపాలపురములో ♦ కోరవెలసిన సక్కు బాయిని వేడండీ♦ఆనంది పురములో ఆనందముతోడ♦ఆ జ్ఞాన దేవునికి హారతులివ్వండీ ॥శ్రీ॥ నిక్కముగను తుకారాముడు దివిపురిలో నిలిచియుండు♦దీనదయాళోయని తడయక వేడండీ ॥శ్రీ॥ పతితులనెల్లా పండారి భక్తులకెల్లా ♦ పుండరీకుడే యండ

యని పండరి జేరండీ ॥(శ్రీ)॥ కలియుగ కడద్వారకాపురము రండీ కటినిహస్తుడయిన పాండురంగని జూడండీ ♦ కోటియంత్ర మహాఋషి పుడమిలోన నిండియుండి ♦ తటుకున నారాయణ దాసుని బిలచెను జూడండీ ॥(శ్రీ)॥

గురువు

భక్తా! పండరిపురి చేరబోవ్వాదమా ॥పం॥

పావనమైన పండరీ ♦ భక్తాల నిలయమె పండరీ పరమ పదమె పండరీ♦భాగవతుల పండరీ ॥భ॥ పం॥

శిష్యుడు

స్వామి! పండరి పురికేలా పోవనేలా ॥స్వా॥

మండలమున (శ్రీ)పండరికే భక్తులేగుచుందురు♦దండగా నాపండరిలో మహిమగలదని యందురు స్వామి దాచక చెల్పవే దయ బూనవే.॥స్వా॥

గురువు

పుండరీకుని కొరకు పాండురంగడై హరినిలచినాడు ♦ పండరి భక్తులను రక్షించుటకు యిటుకపై వేంచేసినాడు॥భ॥

శిష్యుడు

స్వామి: పుండరీకస్వామి కొరకై రంగడని హరినిలువ నేలాపుణ్యుడగు యాపుండరీకుడు ముందు అందున నుండనేలా ॥స్వా॥దా॥

గురువు

తల్లిదండ్రుల పూజలో యాపుండరీకుడు మునిగియుం డగ♦చాలునని హరి శంఖధరుడై నరములిచ్చెద కోరుమనగా॥ భక్తా పలుకైనా బలుకడాయె పుండరీకుడూ ॥భక్తా॥ పం॥

శిష్యుడు

స్వామి! అండజవాహనుండు హరి ఆనందముతో వేం చేయగా♦పుండరీకుడు పలుకరించక తులువతనమున నుండ నేలా ॥స్వా॥దా॥

గురువు

తల్లిదండ్రులకంటె దైవము ధరణి వేరేలేదని పూజ చేయా♦పుండరీకుడు పుణ్యమూర్తిని గాంచలేదే ॥భక్తా॥ పిల చెను హరి యాపుండరీకుని ॥భ॥పం॥

శిష్యుడు

స్వామి! యేమికోరె యా పుండరీకుడు దివ్య సుందర మూర్తిని♦యేమివరమిడె రంగడు చండభాను తేజుడు ॥స్వా॥

గురువు

భక్తా! యిటుకపై కటిని హస్తుడై ♦ యిల పండరిలో నుండవలెనని ♦ పాండురంగడి భక్తులను రక్షించమని కోరె పుణ్యాడూ ॥భ॥

శిష్యుడు

స్వామి! భక్తివైకుంఠమె పండరిక్షేత్రము, పుడమి కడపపురములో హరి రంగడై వేంచేయనేలా ♦ తెడయకను నారాయణదాసుడు పుడమిలో నిటు ప్రబలనేలా ॥స్వా॥దా॥

గురువు

భక్తా! కోటియంత్ర మహాబుషి పుడమిలోనే ♦ నిండి యుండి♦కోరివేడెను రంగని ♦ జన్మించె నారానాముని భక్తా♦ కలియుగ కడద్వారకాపురమే కడపా ॥భ॥పం॥

22. రంగుజండాలభజన రమ్యమైన రంగని భజనా ♦ రయమున బోతున్న దే పండారి జేరి ♦ రయమున బోతున్న దే ॥రం॥ పుండరీక వరదయని పండారివిఠలయని పరుగులతో పోతున్న దే ♦ పండారి జేర పరుగులతో పోతున్న దే ॥రం॥ తంబూర తాళముల తాండవ మాడించుకుంటూ ♦ తడవు లేక బోతున్న దే భక్తులగూడి ♦ పండారి కేగు చున్న దే ॥రం॥ శ్రీ పాండురంగని జూడా శ్రీ సక్కూబాయిని వేడ వడిబడుతు పోతున్న దే పండారికీ ♦ వేడుకతో పోతున్న దే ॥రం॥ కార్తీక ఏకాదశీ కడపాపురముబాసి ♦ కదలక వేంచేయుచున్న దే పండారిపురికి ♦ పరుగులతో పోవుచున్న దే ॥రం॥ నారాయణ దాసుని బిలచి ♦ నవనీత చోరుని దలచి ♦ నటనజూపి పోవు చున్న దే పండారి భజన ♦ పండరి కే పోవుచున్న దే ॥రం॥

23. ధ్వజముబట్టండీ పండరీ ధ్వజమునెత్తండీ ♦ నిజమైన శ్రీరంగని భజనచెయ్యండీ ♦ రంగని నమ్మి కొల్వండీ ॥ధ్వ॥ భక్తి యనే పడవనెక్కి భజన చెయ్యండీ పండరీలోనుండే పుండరీ కుని అండ జేరండి పండరిపురమే చేరండి ॥ధ్వ॥ గోవిందమురళి యని కోరివెడలండి ♦ భక్తులారా రంగడొకడే మరచిపోకండీ ♦ విఠలుని నమ్మి వేడండీ ॥ధ్వ॥ ఆలుబిడ్డ లన్నదమ్ముల ఆసించ బోకండి, శాశ్వతమైన పదవులిచ్చే తల్లిని వేడండి ♦ శ్రీ సక్కూ బాయిని గొల్వండి ॥ధ్వ॥ యౌవ్వన ప్రాయమని యెగసిపడ కండీ ♦ యముని కింకరులకుజిక్కి యేడ్వబోకండి ♦ మూన్నాళ్ళ ముచ్చటకై మురియబోకండీ ॥ధ్వ॥ ధాత్రికడప పండరి భక్త దాసుని నేలండీ నారాయణదాసునికి దారి జూపండీ ♦ శ్రీ కడప రంగని వేడండీ ॥ధ్వ॥

24. అదిగో చూడుడీ పండరీ ఓ భక్తులారా ॥అ॥

అందు పారుచుండే గంగా♦అదే మన చంద్రభాగ♦తొంవ రతో రండీ వేగా♦స్నానమాడుదమూ వేగా ॥అ॥ గోపురాకలశముల కొమరొప్పుచుండె పురి♦అదే-మాడుడీ గోపాలపురిదధి మర్దన జేసిన గిరీ ॥అ॥ పండరి చిరుతలు చేతబట్టుకొని తాండవమాడేవారు♦పాహిపండరి నాథయని పాటనుబాడేవారు ॥అ॥ చీమలబారుల తీరున నిలచి స్నానముచేసేవారు♦దానముచేయువారు హరి గానము జేసేవారూ ॥అ॥ పచ్చతోరణంబులపై కెగురుచుండే♦ధ్వజముగల ముచ్చటగా గట్టియుండు♦అచ్చట పాండురంగడుండు ॥అ॥ గోపికేలత గోపాలాయని గొబ్బియాడేవారు♦గోవిందాహరి గోపాలాయని కోరిభజించేవారూ ॥అ॥ కలియుగ కడద్వార కాపురమే కడపపురము♦కరుణతో నారాయణదాసుని కుదురగ నిలిపినపురము ॥అ॥ భక్తిమార్గమున భజనతోనె బ్రహ్మనందమే పురము♦తడయక భక్తులకొరకై రంగడు తాండవమాడించె పురమూ ॥అ॥

25. భక్తివైకుంఠమనే పండరి యిదియేనా♦పరమ భక్తులారా ఓసాధులారా ఓతల్లులారా ఓతండ్రులారా ॥భ॥ నామజ్ఞానదేవులుండే♦నరహరీ భక్తుడుండే♦దామాజి దాసుడుండే♦ప్రేమాబాయి నిలచియుండే ॥భ॥ గోవర్ధనగిరినెత్తి గోపాలపురము జేరి♦కోరి సక్కూబాయిని నిలిపి గోపాలుదుండె క్షేత్రం॥భ॥ ముక్తికిదేనా భక్తిమార్గం♦భక్తులకిదేనా బ్రహ్మనందం సాధుల దేనా పరమానందం ॥భ॥ నారాయణదాసుని బ్రోచెధీరుడైన భక్తులబ్రోవ♦ధీర నరసింహులు డుండే ధాత్రీ శ్రీ కడప పురము ॥యి॥

26. హారే అనంతా పండరినాథా కృష్ణా కృష్ణా
హారేముకుందా గోవిందా హరి రంగా రంగా
అండజవాహనా కుండలిశయనా కృష్ణా కృష్ణా
నీ అండ జేరి యుండినారా రంగా రంగా॥ ॥హా॥
నామదేవుని నేలితివయ్యా కృష్ణా కృష్ణా
నన్నాదరించి ప్రోవుమయ్యా రంగా రంగా ॥హా॥
బోదల బాబను బ్రోసలేదా కృష్ణా కృష్ణా
నాబాధలు దీర్చవేగ రారా రంగా రంగా
దామాజీకి దర్శనమును నొసగగ లేదా కృష్ణా కృష్ణా
యీదాసునిపై యిక దయరాదా రంగా రంగా
కడపపురింబున పండరిభక్తులు కృష్ణా కృష్ణా
కడుభక్తితో నిన్నే నమ్మినారు రంగా రంగా॥

27. ఇలలో కలియుగ వైకుంఠంబను ♦ పండరిక్షేత్రంబిదేకదా♦యిదేకదా యిదేకదా♦భక్తులక్షేత్రంబిదేకదా ॥ఇ॥

సకల చరాచర జీవకోట్లకు♦కలియుగ రంగడు అతడేకదా♦అతడేకదా అతడేకదా♦మన పండరినాథుడు యితడేకదా ॥ఇ॥ భక్తకోటికె ప్రబలినదేవి పండరిరాణి యీమెగదా♦పండరి భక్తుల పావనజేసే పండరితీర్థం బిదేకదా♦యిదేకదా యిదేకదా♦చంద్రభాగతీర్థం బిదేకదా ॥ఇ॥ అండపిండ బ్రహ్మాండ మంతటకు అండజూపినది యితడేకదా♦యితడేకదా యితడేకదా♦పుండరీకుడు యితడేకదా ॥ఇ॥ కడప పురంబున సన్నిధికోరకై కదలకనిలచిన దితడేకదా♦పుడమిలో నారాయణదాసుడు నమ్మిన పండరి విఠలుడు యితడేకదా ॥ఇ॥

## 28. సావేరి తోడి ఏకతాళము

కోటియంత్ర ఋషిచంద్రమా♦నీవు నామదిలోన నివ
శించుమా ॥కో॥ తలుపున మీదివ్యచరణంబులను నిల్పి కలి
మాయలను బాపుమా♦నీవు నామదిలోన నివసించుమా ॥కో॥
అంధకార గదిలోజిక్కి నే అంధుడ నాకేదీగతి♦అష్టాక్షరి
మంత్రానుభావమును దెల్పు ఆనందముగ జేయవే♦నీవు నా
సంశయమును బాపుమా ॥కో॥ తనువుఖాయమని యుంటిని
కొన్నినాళ్ళు ధనము స్థిరామని యుంటిని♦కామాంధ కారుడ
నయి కాంతలతోగూడి కలిదోషములు గంటిని♦రంగా నీ
దయతో మీనామము వింటిని ॥కో॥ ఋషిచంద్రనిన్ను నమ్మితి
యేజన్మకైనను♦కోరెనా మీచరణమేగతీ♦దాసాదాసులకు
నెల్లదాసుడనై యుండులాగు దారిజూపి ననుగావరా♦నీవు
నా దోషములను బ్రోక్కరా ॥కో॥ అవని నారాయణ
దాసుని శ్రీకరుణయను కనుకుగ నిలుపూకోని♦భక్తులకెల్లాను
భక్తిశక్తులతోటి ముక్తికి దారిజూపుమా♦నీవు నా దోషము
లను బ్రోద్రొక్కుమా ॥కో॥

## 29. శ్రీరాగం - ఏకతాళం

పారిరారా కృష్ణా పారిరారా కృష్ణా♦పండరిపురి విడిచినీవు
పారిరారా కృష్ణా ॥పా॥ చంద్రభాగా తీర్థములోన స్నానమా
డర♦స్నానమాడి పరుగుపరుగున వేగ రారా ॥పా॥ అక్కా
రాతో రావయ్యా మ్రొక్కెతినయ్యా♦గ్రక్కునాను నిక్క
ముగ వేగ రావయ్యా॥పా॥ ధరలో నారాయణదాసుడు కాచీ
నాడయ్యా♦పాచికలాడుటకూను వేగరావయ్యా ॥పారి॥

## 30. ఫీల్-ఏకతాళము

పండరిక్షేత్రము భక్తులగూడుక సేవించేదిక యెన్న టికో♦గోవిందాయని గోపాలాయని కొనిభజించే దెన్నటికో♦ గోవిందధాముని గోపాలకృష్ణుని గొబ్బియాడే దెన్నటికో♦ భక్తుల పాదధూళి శిరమునదాల్చుక భజించేదిక యెన్నటికో♦ శ్రీరంగధాముని శృంగారమునుచూడభాగ్యమింకెన్నటికో♦ చంద్రభాగ గంగాస్నానము జేసి చేరిభజించే దెన్నటికో॥పండ॥ కడపపురంబున నారాయణదాసుడు కదలక నిలిచే దెన్నటికో కలియుగ కడద్వారకాపురంబులో మహిమను జూచే దెన్న టికో ॥పండ॥

## 31. జారఝూటి త్రిపుటగతి - ఏకతాళం

భక్తులారా మీరురండీ మన పండరిక్షేత్రము పోవు దమూ॥భ॥పండారిక్షేత్రమే పోవుదమా మన పండారినాథుని సేవింతమా ♦ మన విఠలరాయుని సేవింతమా పాండురంగని దర్శింతమా॥భ॥ పుండరీకునికొరకు విఠోబా పండారిపురములో నిలచీనాడే ♦ పండారినాథుని భక్తూలెల్లా మన మందారమూ గూడి ఆడుదమా♦మనము బ్రహ్మానందము జెందీ పోవుదమా♦ మనము బ్రహ్మానందము జెందీ ఆడుదమా॥ భక్తులారామీరూ రండీ మనపండారి క్షేత్రము పోవుదమా♦భక్తూలను రక్షించు టకు పరమాపురుషుండై యున్నాడె ♦ ఆ పరమాత్మునీ గాన కనే బ్రమసి తిరుగుతున్నానే ॥భ॥ పండారిక్షేత్రమే పోవు దమా మన చంద్రభాగతీరమే చేరూదమా♦చంద్రభాగతీరమే పోవుదమా మన పాండురంగని సేవింతమా ॥భ॥ సక్కు బాయీకొరకు విఠోభా స్తంభమున కట్టుబడియున్నాడే♦ఆరంగా నాథుని భక్తూలెల్లా శ్రీరంగవిఠలాయని పాడుదమా ॥భ॥

### 32. హిందుస్తాని - జల్ద

పండరీక జండా బడాజాయింగే ♦ పండరినాథ జండా బడాజాయింగే ♦ పాండురంగజండా బడాజాయింగే ♦ బడా జాయింగే వుడాజాయింగే ♦ సకూ్బాయిజండా బడా జాయింగే♦మీరాబాయిజండా బడాజాయింగే ♦ చొకమేల జండా బడాజాయింగే♦వుడాజాయింగే♦తుకారాంజండా బడా జాయింగే♦వుడాజాయింగే॥

### 33. హిందూస్తాని - ఏకతాళం

జండా చెడాచెడాతె జాయింగే ♦ పండారిజాయింగే జాయింగే♦పండారిజాయింగే జాయింగే ♦ పండారి జాయింగే ॥జం॥ కాపూరబీర లేతే♦కంబాత హెండలేతే ♦ సాతోంయుసాత లేతే ♦ సజ్జలక సంగమిల్కే ॥ జ ॥ కారోరేభజకే కిప్యారీ ♦ శ్రీనాథనామప్యారీ♦మోహనాబక్ సిప్యారీ ♦ జగమేబలాము రారీ॥జ॥జండాఆధారలేకే♦నారాయణకు సాతలేకే♦సాధోకు సాతలేకే♦సజ్జనక సంగమిల్కే॥

### 34. ఫీల్ త్రిసగతి

ధ్వజమెళ్ళి పోతున్నదో శ్రీరంగని భజనెళ్ళిపోతు న్నదో ♦ భజనెళ్ళిపోతుంది భక్తులతోగూడి ♦ ధ్వజమెళ్ళిపో తుంది సాధులతోగూడి♦ధ్వజమెళ్ళిపోతుంది భక్తాబృందము తోటి ॥ధ్వజ॥ ధ్వజమే గంభీరమయ్యా ♦ శ్రీరంగని భజనే ఆనందమయ్యా ♦ సద్భోరులనుగొట్టి శంఖానాదముతోటి ॥ధ్వజ॥ రంగడేశృంగారుడయ్యా ♦ శ్రీరంగని చూచినచాలు నయ్యా ♦ సేవించవలెగాని చెప్పినతీరనట్టి ॥ధ్వ॥ పాపకర్మ గుంటాయనీ♦యిందేయుంటే బాధకరమునిండాయని ♦ పంచా ము॥తులబాసి ఇడాపింగళ మధ్యనుండి ॥ధ్వ॥ ధరలో నారా

యణదాసునీ భ్రూమధ్యమందు అందముగనిలుపూకొనీ♦ఆనంద మాడుకొంటూ హరిహరి యనుకొంటూ ॥ధ్వజమెళ్ళి॥

### 35. కాంభోజి-ఏకతాళం

పరమభక్తురాలా మనమందరమునుగూడి♦యారంగని పురమున దివ్యవైభవము సేవించెదమూరండీ ॥పర॥ కాళ్ళ యందెలుగట్టీ ♦ కరతాళములనుచేబట్టి ♦ జైజైరంగ జైజై యనుచు రయమున మీరూరండీ॥పర॥ కాషాయబట్టలనుగట్టి♦ దట్టీలను బిగగట్టి♦మన కామక్రోధములగొట్టి♦ రెండెడ్లను కాడికి గట్టి♦యాపండరి మార్గముబట్టి♦మన పండరీక్షేత్రముజుట్టి♦యా పరబ్రహ్మమను రంగనాథులను సేవించెదమురండీ ॥పర॥ కడప పురంబున నిలిచి♦నారాయణదాసుని బిలచి♦శ్రీరంగనాథుని గొలిచి ♦ గురుమంత్రచౌకను తీసి♦ ఫెడల్ ఫెడల్ మని అడల గొట్టెడము తడయక మీరురండీ ॥పర॥

### 36. హిందూస్థాని బేహాగ్ - ఏకతాళము

భక్తులారా సాధులారా రండీ పండరిపోవుదమూ ♦ మీరూ రండీ పండరిపోవుదమూ♦ఆ పండరినాథుని వైభవము మనము కన్నులారాగాంతమూ ॥భ॥ తంబుర తాళవాద్యము లతో భజనలుండూనూ♦అచట బృందములుండూనూ♦ఆ భజన బృందములలో రంగడు వెలుగుచుండునూ ॥భక్తు॥

### 37. హిందూస్థాని బేహాగ్ - ఏకతాళం

చెలో చెలోరే చంద్రభాగతీరే లవుకన్ ♦ బనేఠాకూ రజీ పీతాంబరధర రక్కుకు లేకర్♦చాకర్ బనె గోపాలజీ ॥చె॥ జంగల్ పిరకర్ గయ్యా చరాకన్ మాలీబనేవనమాలీ గోపి లాల్ ♦ యీాటకపుష్పర్ ఖడరయకలియుగ శాలీ ॥చె॥ హాలో

హాలో రే పండరిపురకు ♦ హరిభజన్ కా ప్యారీ చోకమేళా ఘురకూ ♦ జాకర్ పాతేహైసుకుమారీ ॥చో॥ వారేలాలా కడపావాలా ♦ నారాయణ్ కుబచానేవాలా ♦ బచాబచావో మురళీలోలా భక్తన్ కు పాలనెవాలా ॥చె॥

## 38. ఫీల్-ఆదితాళం

జాతేహై జాతేహై ♦ హం పండరిపురకూ జాతేహై ♦ చెల్ తేహై చెల్ తేహై ♦ హం గోపాలపురకూ చెల్ తేహై ॥జా॥ కర్తేహై కర్తేహై ♦ హం విఠల్ భజన కర్తేహై ♦ విఠల్ కపర్నా ఘూంశబంద్ కర్ ♦ వృద్ధెవృద్ధే జాతేహాయి ॥జా॥ కహితేహాయి కహితేహాయి ♦ హం నారాసాదన్ కుకహితేహాయి ♦ నహినహి బరోసకిస్కా జీవనదోదిన్ కాహాయి ॥జా॥ ఆతేహాయి ఆతేహాయి హం కడపమహార్మెఆతేహాయి ♦ జాతేహాయి జాతేహాయి హం నారాయణ్ కు లేకర్ జాతేహాయి ॥జా॥

## 39. కల్యాణి-త్రిసగతి

ఏడానున్నదో పురముజాడా తెలియరాదు ♦ ఆనాడు వినియున్న ఆపండ్రాపురంబూ ॥ఏ॥ భీమానదీపాయ యట ♦ చంద్రభాగాతీరమట ♦ పండారిక్షేత్రమట ♦ విఠలుం డుండేస్థళ మట ॥ఏ॥ భక్తులుండేవాసమట ♦ భజనలుండేనెలవట ♦ పుండరీకుని అలయమట ♦ రంగనాథుని సన్నిధియట ॥ఏ॥ అవనికడప పురములో ♦ నారాయణదాసుడు తెల్పుచుండిన ♦ నవనీత చోరుని నందానందనుని పురము ॥ఏ॥

## 40. జంఝూటి-ఆదితాళం

ఎంతదూరమో పండరి యెంతదూరమో ॥ఎ॥ యెందు జూచినగాని దారిగానరాదామె ॥ఎ॥ చంద్రభాగతీరమనే

పండరీపురామిటకు ॥ఎ॥ పుండరీకాత్ముడు అండజావాహనుడు♦ దండీగ వెలసియుండే రంగనిపురమిటకు ॥ఎ॥ గుళ్ళుగోపురాల్ గల సక్కుబాయిస్థానముగల రక్కుమాయిసన్నిధిగల రంగ డుండేక్షేత్రమిటకు ॥ఎ॥ పుండరీకునిసన్నిధిగల ♦ పండరీభక్తుల భజనలుగల ♦ పాలనజేసె దేవుడుగలా ♦ భక్తాల పురామిటకు ॥ఎ॥ పుడమికడపవాసుడట ♦ పండరీరంగడటా ♦ నారాయణ దాసుడు నమ్మినట్టి నందబాలుని పురామిటకూ ॥ఎ॥

## 41. హిందూస్తాని - ముఖారి

ఏదయ్యా పండరిదారి ఓసాధులారా ॥ఏ॥ ఓసాధులారా ఓభక్తులారా ॥ఏ॥ భక్తిజ్ఞానభజనగల ముక్తిజూపు శక్తిగల♦ భక్తిముక్తియుక్తిగనే భక్తాలపురికేగు ॥ఏ॥ చంద్రభాగతీరు డనే♦ బృందావనలోలుడనే ♦ యింద్రాదుల శూరుడనే యిల పంఢ్రాపురికి ॥ఏ॥ భక్తాలధూళియైన పండారిభక్తుడైన ♦ నారనాముడుచూపినట్టి నందానందునిపురికి ॥ఏ॥ తడవులేక దెలుపరయ్యా ♦ వడిబడియున్నామయ్యా ♦ పుడమికడపపురీనుండి పండారిపురికిని ॥ఏ॥

## 42. ఝ్యాగ్ - ఏకతాళం

ఇదియేన పండరిక్షేత్రం ఓసాధులారా ♦ యిదియేన పండరీ ఓసాధులారా ♦ ఓభక్తులారా ఓభక్తాలారా ఓసాధు లారా॥ ఎన్నోజన్మములనుంచి తన్నూగానలేక ♦ యన్నూల మిన్న ప్రసన్నూలజేసిన ॥ఇది॥ కుడువనడువ యోచన మన కెంతోమాత్రంబులేక♦వెడలివచ్చెటివార కడువడిబ్రోచిన ॥ఇ॥ భక్తుడైనవాని కష్టాములనుదీర్చి♦యిష్టాముతోడ ప్రతిష్ఠలుగ జేసిన ॥ఇది॥

## 43. కీరవాణి - ఏకతాళము

ఇదేగదా యిదేగదా మన ♦ పండరిక్షేత్రం బిదేకదా ॥ఇ॥ పండరిక్షేత్రంబిదేకదా ♦ మనపండరినాథుడు యితదేకదా ॥ఇ॥ యిదేకదా యిదేకదా మన చంద్రభాగ తీరామిదేకదా ॥ఇ॥ యిదేకదా యిదేకదా మన భక్తులపురము యిదేకదా ॥ఇ॥ పండరి విఠలుడు యితడేకదా ♦ మన పుండరీకుడు యితడేకదా ॥ఇ॥ యిదేకదా యిదేకదా నారాయణపురము ఇదేకదా ॥ఇ॥ కడపాపురమున కమలగర్భుని పండరిక్షేత్రంబిదేకదా ॥ఇదేగదా॥

## 44. నామావళి

| | | | |
|---|---|---|---|
| పండరిక్షేత్రం | బిదేకదా | పండరినాథుడు | ఇతడేకదా |
| వైకుంఠక్షేత్రం | ,, | విఠోబదేవుడు | ,, |
| గోపాలపురము | ఇదేకదా | భక్తులదేవుడు | ,, |
| భక్తులపురము | ,, | భక్తవత్సలుడు | ,, |
| ముక్తికిమార్గం | బిదేకదా | దేవదేవుడు | ,, |
| భక్తికిమార్గ | ,, | రక్కుమాయిదేవి ఈమేగదా | |
| బ్రహ్మానందం | ,, | సక్కూబాయీ | ,, |
| ఓంకారశబ్దం | ,, | మీరాబాయీ | ,, |
| పండరిభజన | ఇదేకదా | కూర్మాబాయీ | ,, |
| శ్రీవిఠలునిభజన | ,, | రామాబాయీ | ,, |
| కడపాపురము | ,, | రాధాబాయీ | ,, |

## 45. వసంత-త్రిసగతి

పురముజూడండి రంగని క్షేత్రముజూడండీ♦పావనమైన చంద్రభాగ తీరముచూడండీ ॥పు॥ నామదేవుని జ్ఞానదేవుని నమ్మిగొల్వండి ♦ ముందుగయా తుకా్కరాముని అండజేరండీ రంగని సన్నిధిజేరండీ ॥పు॥ సత్యమైన సక్కుబాయి తల్లిని జూడండీ ♦ సర్వత్యాగియైన చొకమేళను చక్కగ జూడండీ రంగనిపురము జూడండీ రంగని సన్నిధి జేరండీ ॥పు॥ ముక్తి దాతయైన పాండురంగని జూడండీ♦రమణియైన రకు్మమాయి దేవినిజూడండీ ॥పు॥ తల్లితండ్రులు పూజచేసిన తండ్రిని జూడండీ♦ముందుగ యా పుండరీకుని సన్నిధిజేరండి ॥పు॥ కలి కాలమందు వెలసిన కడపలో జూడండీ♦అందమైన ఆర్యవైశ్య భజనలు చూడండీ ॥పు॥ అవని కడప చెన్నరాయని కన్నుల జూడండీ ♦ పండరిలోనిబాల భక్తభజనలు చూడండీ ॥పు॥ కరుణగలిగి తాడిపత్రి భక్తులజూడండి♦అందమైన బాలభక్త భజనలు జూడండీ ॥పు॥ నందనందుని భక్తులైన దాసుల చూడండీ నమ్మిన నారనామునికి దారిజూపండీ ॥పు॥

## 46. హిందూస్తానికాఫీ - త్రిసగతి

పాండురంగా యేహిరే ♦ పండారిరాయ యేహిరే ♦ పండారిరాయయేహిరే♦పండారిరాయ యేహిరే♦విఠ్ఠోబరాయ యేహిరే రకు్మమాయి యేహిరే ♦ పాండురంగా యేహిరే యేహిరే యేహిరే ♦ పండారిరాయ యేహిరే ♦ జ్ఞానదేవ యేహిరే♦తుకా్కరామ యేహిరే ♦ పండారిరాయ యేహిరే ॥పాండు॥

## 47. బ్యాగ్ - ఆటతాళము

ఇదేకదా పండరిపురంబు రంగనిపురంబు ॥ఇ॥ కాంచన మణి నిలగోపురంబులు ♦ తళతళమను భూచక్రగొడుగులు ♦ ప్రణవనాదముల గంగాజలంబులు ♦ పండరిభక్తుల మహాక్షేత్రము ॥ఇ॥ ఎచ్చటజూచిన గోపురంబులు♦యెందుజూచినను తిరుమణికాపులు♦యెచ్చటబోయిన విఠలశబ్దములు ♦ సతీమణులకు మహాక్షేత్రము ॥ఇ॥ నారాయణదాసుడు పిలచినపురము♦ పాండురంగడాడే స్థలము♦అఖిలజీవుల కాధారక్షేత్రం ॥ఇ॥

## 48. నామావళి

ఎచ్చటజూచిన, గోపురంబులు ఎందుజూచిన, భజనగుంపులు

| | | | |
|---|---|---|---|
| ,, | ధ్వజస్థంభములు | ,, | రంగుజండాలు |
| ,, | మహాశల్లబు | ,, | తిరుమణికాపులు |
| ,, | తాళశబ్దములు | ,, | నాట్యరంగములు |
| ,, | మేడమందరములు | ,, | మంగళవాద్యములు |
| ,, | సాధుజనంబులు | ,, | భక్తబృందములు |
| ,, | ప్రణవనాదములు | ,, | మంటపంబులు |
| ,, | ధర్మశాలలు | ,, | సదావర్తులు |
| ,, | సమారాధనలు | ,, | ధర్మవేత్తలు |
| ,, | మృదంగశబ్దములు | ,, | మేనాపల్లకులు |
| ,, | పుణ్యపురుషులు ॥ఇ॥ | | |

## 49. జంఝూటి-త్రిసగతి

నవనీతచోర దేవకీ వసుదేవనందనా♦వసుదేవనందనా యశోదనందనా ॥నవ॥ బృందారకార వందిత ఓభక్త చందనా ఓ భక్తచందానా ఓ భక్తచందానా♦యిందీవరాయలోచనా ఆనందచందనా ॥నవ॥ బాలూరగూడి నామస్మరణ జేసికొం

దమా♦భక్తులపాదధూళి మనపై జల్లుకొందమా ॥నవ॥ రాజ రాజ మహారాజ రాజశేఖరా ♦ ఓరాజశేఖరా ఓరాజశేఖరా రాజ రాజసూర్య త్యాగరాజ శేఖరా ॥నవ॥

50. కాఫీ-ఏకతాళం

కృష్ణాకరుణాలోల గోవర్ధనగిరిధర గోపాలా ♦ గోవర్ధన గిరిధర గోపాల గోవర్ధనగిరిధర గోపాల ॥కృ॥ నందకుమార నవనీత-చోరా దీనదయాళో నన్నేలుకోరా ॥కృ॥ పక్షివాహన పాండవపక్ష♦నీదండజేరితి నన్నుగాపాడరా ॥కృ॥ ఆపద్బాంధవ అనాథరక్షకా♦ఆదరించరా ఓపాండురంగా ॥కృ॥

51. సురటి - ఏకతాళం

మురళీలోలకృష్ణా! మురళీలోల మురళీలోలా మురళీ లోలా మురళీలోలా ॥ము॥ ఆశచేత సిన్నాశించినానుర ♦ మోసముచేయక-చూచిపోవారా ॥ము॥ నన్నునేలుట నీకది తప్పా♦రంగా యూరకుండుట గొప్పా♦ముక్తిభిక్షబెట్టుమప్పా♦ వేగవచ్చిగావరా పండారీరంగప్పా ॥ము॥ కలిమాయలనుండేది సంతా ♦ నిన్ను గానకుండేదె చింతా ♦ కలిమాయలనుండేది సంతా ♦ తోలుబొమ్మలుండేదె చింతా ♦ నిన్నుగానకుండేదె చింతా ♦ ఆహావొద్దు వొద్దురా గంతాబొంతా ॥ము॥ కడప పురమునందు నారాయణదాసుడుండు సట్టిచూచితె మునగ బెండు♦వత్తిచూచితె రత్నాలచెండు ♦ వూరకుండితె ముండ్లూ గుండ్లూ రంగ ॥ము॥

52. సురటి-ఏకతాళం

మురళీక్రిష్ణారంగా! ముద్దులక్రిష్ణా ముద్దులక్రిష్ణా ముద్దుల క్రిష్ణా ॥ము॥ సర్వలోక ప్రాణరక్షా ♦ శ్రీనివాస జగద్రక్షా ♦

సాధురక్షక కషా యేలరా మోహన ॥ము॥ గోకుల బృందా వనా హేగోపిక వస్త్రాపహరణ గోపబాల జాలమేలరా మోహన ॥ము॥ పేపండరి విఠలనాథా పాలించరభక్త వినోదా వాదా పద్మినినాథా మోహన ॥ము॥ దాశరథే విఠలరంగా తాళ్ళపురీ పాండురంగా వైభోగరంగా వొయ్యారి రంగా ॥ము॥ నవనీతకాళంగి క్రిష్ణా నన్ను నేలర బాలక్రిష్ణా నారాయణదాసుని రక్షించే క్రిష్ణా ॥మురళీ॥

## 53. ఆనందభైరవి - త్రిసగతి

మాధన మూరాహరే కణ్ణావాడ కణ్మణియే ॥మా॥ ముతంతుతాదురయే వోడాదే వొలియూదె కణ్ణావాడ కణ్మ ణియే॥ గోపికాస్త్రీలక్ కూడి గూడయాడినబాల పాపహా్తై బద్దీపరోడక్ బత్తర్ చిత్తర్ ముత్తర్ సత్తియె గోవిందా మురహారె కణ్ణావాడ కణ్మణియే ॥మా॥

## 54. హిందూస్తాని - తోడీ త్రిసగతి

క్రిష్ణారామగోవింద నారాయణ హరి ॥క్రి॥ రామక్రిష్ణా యని ప్రేమతో పిలచిన మోమైనజూపవేమి నారాయణా॥క్రి॥ అండజవాహన పుండరీకాక్షునీ అండజేరితిమయ్యా నారా యణా హరి ॥క్రి॥ పరమదయాకర పాలించీరావేర దీనదయా కర నారాయణా హరి ॥క్రి॥ పాండురంగాయని భక్తితో దల చిన యికనైనదర్శనం బివ్వుమయ్యారంగ యికనైన దర్శనం బివ్వుమయ్యా ॥క్రి॥ ఆపద్బాంధవ అనాథరక్షక మా ఆపద లను దీర్చవేరా నారాయణా నారాయణా హరి ॥క్రి॥

### 55. బేట్రాయి సామిదేవుడా అను వర్ణమెట్టు

భక్తులపాలి దేవుడా సందారిలోల ♦ దేవుడై వెలసినా
పుర ♦ విఠాలరాయుడని విఠోబ దేవుడని వేణుగానలోలుడని
వన్నెకెక్కిన దేవుడా ॥భ॥ బక్క బాసని గాంచినావురా ♦ భక్తుల
పాలి బాంధవుడవై వెలసినావురా ♦ అల్లారిబాలుడవై గొల్ల
బాలుండవై ♦ గోకులవాసుడైన గోవిందరాయుడా ॥భ॥ రంగ
రంగ నిన్నె నమ్మితి యేనాటికైన రంగని పాదమే గతి ♦ సారసాక్షి
నిన్ను సమ్మతింపనశముగాదు ♦ సమయమిదే గావుమయ్యా ♦
సాధుజనాపోషకయ్యా ॥భ॥ రంగదేవ రక్షింపరా ♦ యీపుర
ములో మాకెల్లరికి దారిజూపరా ♦ కడపాపురములో కరుణించి
వెలసిన నారనాముని బ్రోవరా శ్రీరంగవాసుడా ॥భ॥

### 56. జంఝూటి - ఏకతాళం

గోపాలా నందబాలా ఓభక్తపాలా ♦ ఓనందబాలా
ఓనందబాల యశోదబాల ॥గో॥ భక్తజనోద్ధారక ఆపన్న
రక్షకా ఆపద్బాంధవా క్రిష్ణా ॥గో॥ గోపికామనోహరా
గోవర్ధనోద్ధార గోవిందదామోదర గోపప్రియా మనోహర
॥గో॥ గోకులబృందావన గోపికావస్త్రాపహరణ గోపపోషబాల
క్రిష్ణా గోపప్రియా చిన్నిక్రిష్ణ ॥గో॥ కమలనయన వాసరుడా
కడపపురీ రంగడేనా నారానాముని నేలలేవా రత్నభూషణ
దేవదేవా ॥గో॥

### 57. బేగడ-ఆదితాళము

మోహన మురళీలోలా గొల్లనంద యశోదబాలా ♦
గోపాలబాలా గోపికాలోలా ♦ శ్రీలోలా చలలోలా ॥మో॥ ఆడే
వాడవు నీవెకదా పాడేవాడవు నీవెకదా ♦ దయరాదా నామీదా

॥మో॥ గోకులమందార గోవర్ధనోద్ధార దదిచోరా చిన్నిబా ఆ ఆ ఆ ల ॥మో॥ వ్యాకరణము మేము చదివిమెరుగము వాక్కుశుద్ధిలేదూరా ॥మో॥ కడపపురీవాసుడా కరుణాసము ద్రుడా నారనాముని బ్రోవరారా ॥మో॥

## 58. బేగడ-ఏకతాళము

కపటనాటక సూత్రధారివై కడపపురంబున నున్నావె పాహీయను శ్రీభక్తులగూడక పండరిపురమున నున్నావె ॥క॥ భక్తరామదాసుని కొరకై భద్రాచలమున నున్నావె♦శ్రీశేష శాయి సేవజూపుచూ శ్రీరంగమున నున్నావె ॥క॥ దంపదనా మముతో శ్రీద్వారకపురమున నున్నావె ♦ కోరికదీర్చను తిరు మలపురమున ద్రవ్యముకొరకై యున్నావె ॥క॥ భక్తులు దెచ్చిన పానకముద్రాగుచు మంగళగిరిలో నున్నావె ♦ అంద కత్తెలతో ఆటలాడుతూ బృందావనమున నున్నావె ॥క॥ జగముసర్వమని జనులకుదెల్ప జగన్నాథములో నున్నావె ♦ చోరభక్తిగల చోరులకొరకై చోళంగిపురమున నున్నావె॥క॥ కలిమియుండిన కడపపురంబున కదలకనిలచియున్నావె♦నారా యణదాసుని సమ్ముఖకొరకై నటనజూపుతూ నున్నావె॥క॥

## 59. కరహరప్రియ-త్రిసగతి

రాధారమణ మదనమోహన బృందావన చంద్రక్రిష్ణ♦ సాధుజనమనోహర సర్వాధారాకీరకృష్ణ॥రా॥ గోకులసంచార క్రిష్ణ గోపికమందారక్రిష్ణ ♦ శ్రీకరసురసేవ్యక్రిష్ణ శ్రితజనార్తి హరణక్రిష్ణ ॥రా॥ గోలోకనివాసక్రిష్ణ బాలభక్తపోషక్రిష్ణ ♦ జాలమేలరారాక్రిష్ణ ♦ బాలచంద్రవాలక్రిష్ణ ॥రా॥ పుండరీక నయనక్రిష్ణ♦పండరిపురివాసక్రిష్ణ ♦ చంద్రభానుతేజక్రిష్ణ భండన

ప్రచండక్రిష్ణ రా॥ కూర్మదాసపోషక్రిష్ణ ♦ కుండలీంద్ర శయన క్రిష్ణ ♦ భర్మ్రనాపదారిక్రిష్ణ భవ్యరూపరామక్రిష్ణ ॥రా॥ క్రిష్ణ దాసవినుతక్రిష్ణ ♦ క్రూరదనుజహరణ క్రిష్ణ ♦ వైష్ణవాది సర్వ శాస్త్ర వేదాంత వినోదక్రిష్ణ ॥రా॥

## 60. ఫీల్ రాగం-ఏకతాళం

వీర హనుమంతరారా సంజీవరాయరారా ♦ ఆలంకా కే తెంచునపుడు లంకిణిని గూల్చివేగ లంక కే తెంచితౌర♦లంకా రాజ్యభీకరుడా ॥వీ॥ అతిబలాశాలుడై నట్టి అక్షయా తనుజ లనుగూల్చి ఆరావణుని గర్వమణచిన ధీరుడా ॥వీ॥ మహా నీయుడా నీదుమహిమంబు తెలియరాదు ♦ సాహసంబుతోడ మమ్ము కడ తేర్చ రారధీర ॥వీ॥ నారనాముడు నిన్ను నమ్మిన దేవుడా వేంపల్లెపూరుడా శ్రీగండినిలయుడా ॥వీ॥

## 61. నాదనామక్రియ - చాపుతాళం

నిజముగా జగతిలో వెలిగేదె రంగడని ♦ జగతిలో జెప్పింతునా ♦ నీచరణభక్తులకు నరకమేలేదని నాలుకను గోయింతునా ॥ని॥ పక్షివాహనుడ న్నాపక్షమూ నీవెయని కుక్షిని జీల్పింతునా ♦ అక్షయంబుగ భజన బృందములో నుందువని దీక్షచే నేనిలుతునా ॥ని॥ కమలవల్లభుడని కరుణా సముద్రుడని కుత్తుకను గోయింతునా ♦ పలుమారువేడగా పలికేటిరంగడని పాదములు ఖండింతునా ॥ని॥ నందనందన హరి నీవేనాగతియని నయనములు దీయింతునా ♦ కరిరక్షకా నీవు కడపలో నుందువని కరములు ఖండింతునా ॥ని॥ అనాథ పోషకుడు ఆనందరంగడని అగ్నిలో గూర్చుందునా ♦ రక్షింప వేడగా రక్షించె రంగడని రచ్చలోనే నిలుతునా ॥ని॥ యిల

లోన కలియుగ కడద్వారకాపురము కడపలో జూపింతునా♦ కృతయుగధర్మములు కడపలో వెలుగునని కర్ణములు ఖండింతునా ॥ని॥ నరహరి యీ నారనామునికి దెలిపిన మర్మములు చాటింతునా ♦ కోటియంత్ర మహాఋషి వరపుత్రుడని నేను వసుధలోనే జొత్తునా ॥ని॥

## 62. నాదనామక్రియ ఆదితాళం

అబలులమయ్యా ఆడివేడెదము ఆలకించురంగనాథా ♦ వేగమె నూ మొరాలకించి మముబిరానబ్రోవు రంగనాథా ॥అ॥ పండరిపురమున యిటుకరాతిపై నిలిచియున్న రంగనాథా ♦ ద్వారకపురము రుక్మిణిగూడుక వెలసియున్న రంగనాథా ॥అ॥ అండపిండ బ్రహ్మాండమంతటను నిండియున్న రంగనాథా ♦ దృష్టి గూండ్లమధ్య గూడుకట్టుకొని వెలసియున్న రంగనాథా ॥అ॥ కరుణగలిగిన కడపపురంబున ప్రబలియున్న రంగనాథా ♦ నారాయణదాసుడు తెలిపినరీతిగ నమ్మినాము రంగనాథా ॥అ॥

## 63. జంఝూటి-ఏకతాళం-తిశ్రగతి

శ్రీ రంగనాథ నన్ను బ్రోవ బిగువుయేలరా♦శ్రీరాధా రమణ నిన్ను వేడ తరముగాదురా ॥శ్రీ॥ ప్రహ్లాద నారదుల గాచి పలుకవేలరా ♦ శ్రీరామదాసుకు జేసినటుల అడుగు చేయాకురా॥శ్రీ॥ సక్కుబాయియెందు నీకు సన్నిధి నిల్పెరా♦ శ్రీబోదలబాబ నీకేమి భాగ్యమిచ్చెనురా ॥శ్రీ॥ ఆలూరికోన యందు యేల పడినావురా ♦ పండపాన్పులేక యిచ్చట నుండినావురా ॥శ్రీ॥ యెంతబీద వాడవయ్యా ఓరంగయ్యా ♦ పండమంచములేక యిటుల పండినావయ్యా ॥శ్రీ॥ హద్దులేక ।గద

నెక్కితిరిగినావురా ♦ సద్దులేకనాకుముక్తి దారిజూపరా ॥శ్రీ॥ శ్రీకడప పురమునందు వేంచేసినావురా ♦ నారనామునికి యీ భారమువేగ దీర్చరారా ॥శ్రీ॥

## 64. హిందూస్తాని తోడి-ఆదితాళం

నిన్ను బాసి యెటులనుందురా♦కన్నతండ్రి కలుషహరణ భువనభరణ రాధారమణ ॥ని॥ నీదుమాయ తెలియలేక నిన్ను గొల్లబాలుడనుచు♦క్రమముగా నక్రూరునిబంప ♦ కంసునిమద మణచలేద ॥ని॥ గొల్ల వేషధారివాడ యుల్లమున నెల్లప్పుడు ♦ చల్లగానునిండియుండు వేపల్లెటూరినల్లనిస్వామి ॥ని॥ ఆభారత యుద్ధమందు అర్జునుండు సందేహింప ♦ సంశయంబు దీర్పనెంచి విశ్వరూపము జూపలేద ॥ని॥ సక్కుబాయికొరకు నీవు స్తంభమున కట్టుబడి ♦ గ్రక్కునయా ముక్తాబాయికి♦మోక్షపదవు లివ్వలేద ॥ని॥ పండరిపురమందు నుండక కడపపురి జేరి♦నారాయణుని వెతలుపెట్ట న్యాయమా నంద నంద ॥నిన్ను॥

## 65. ఝంఝూటి - ఏకతాళం

మాధవా రాధాలోల మహిని కడపనుండవేళ ॥మా॥ పెద్దమూర్తియైన తూర్పుదిశన పెంచిలి నృసింహాముండ ♦ గండి వీరధీరుడుండ ఘటికాద్రిలో నుండనేలా ॥మా॥ పావనమైన పాపాఘ్ని పశ్చిమదిశలో పారుచుండ ♦ పుష్పగిరి క్షేత్రముండ పండరిపురిలో నుండనేల ॥మా॥ ఉత్తమోత్తముండైన నుత్తర దిశలో బ్రహ్మముండ ♦ అహోబల సింహాముండ ఆద్వారక నుండనేలా ॥మా॥ అక్షయముగ దక్షిణదిశలో సాక్షిపాల కొండయుండ ♦ కొండరాయుడు నిండియుండ కోరి కంచిలో నుండనేలా ॥మా॥ కోటియంత్ర మహాఋషి, కోరిజడలు

దాల్చిపుడమి ♦ కడపపురిలో నిండియుండా కావేరితీరము నుండనేలా ॥మా॥ పుడమి నారనాముడుండ కడప పండరి భక్తులుండ ♦ దేవుని కడప మీారుండ యెత్తించెద రంగు జండా ॥మా॥

66. కావిడిచిందు-జంఝూటి - తిశ్రగతి

ధీరనరహారిరూపా హే♦శూర పెంచిలిభూపాల ॥ధీ॥ కలుషాహరణ భీకరరమణా శాంతినిజూపరా కాంతిస్వరూప ॥ధీ॥ పంతమదేలరా ♦ చోళంగిభూపా తరమావశమా ప్రార్థన జేయుట పరిపరివిధముల ప్రార్థనజేతు ॥ధీ॥ మన్నించిగావర మంగళగిరిధర ♦ మహిమలు జూపర నరహారిరూపా ♦ కరుణాభరణా కావగ రారా ॥ధీ॥ కలియుగకడద్వార కాపురంబను కడపపురీశుడు పండరిరంగడు ♦ నారాయణదాసుని పాలించే దేవుడు♦మాధవా కేశవా భక్తులగావరా ॥ధీ॥

67. తిశ్రగతి-జంఝూటి-కావడిచిందు

నందనంద గోకులరంగా ♦ గోపాలక్రిష్ణ నవనీతచోర రంగా గోపాలా ॥నంద॥ ముద్దులక్రిష్ణ మురళీక్రిష్ణ ♦ ముకుంద రాధాక్రిష్ణ ॥నంద॥ ద్వారకపురీశరంగా ♦ గోపాలక్రిష్ణ దానవ సంహార క్రిష్ణ ♦ గోపాల శాలక్రిష్ణ చంద్రక్రిష్ణ బాలగోపాల క్రిష్ణ ॥నంద॥ దాశరథే మాధవక్రిష్ణ ♦ గోపాలరంగా యీాశ జగదీశక్రిష్ణ గోపాలా ♦ వ్రేపల్లెటూరి చిన్నక్రిష్ణ♦పాలించరా క్రిష్ణ ॥నంద॥ కడపపురీ కరుణక్రిష్ణ♦గోపాలరంగా నారనాముని నేలుకోరా గోపాలా ♦ గోపాలక్రిష్ణ గోవిందరంగ నందా యశోద్మప్రియా ॥నంద॥

## 68. నీలాంబరి - ఆదితాళం

ఎవరు యిస్తురని పాదముకొరకై జగన్నాథములో నున్నావు♦యెవరుపూసెదరని గంధముకొరకై సింహాచలమున నున్నావు ॥ఎ॥ యెవరుపోసెదరని పానకముకొరకై మంగళ గిరిలోనున్నావు ♦ యెవరుయిస్తురని ద్రవ్యముకొరకై యేడు కొండలపై నున్నావు ॥ఎ॥ యెవరుభరింతురని శాంతికొరకై పెంచలికొండలో నున్నావు ♦ యెవరువేయుదురని పానుపు కొరకై శ్రీరంగములో నున్నావు ॥ఎ॥ యెవరుబూనెదరని త్యాగముకొరకై భద్రాచలమున నున్నావు♦యెవరు తెచ్చెద రని భజనలకొరకై పండ్రాపురమున నున్నావు ॥ఎ॥ యెవరు కట్టుదురని కడపపురంబున సన్నిధికొరకై యున్నావు ॥ఎ॥ నగ ధర నారనామునీ కొరకై నవ్వుతు ఆడించుచున్నావు ॥ఎ॥

## 69. కాఫీ-ఏకతాళం

అమ్మా నన్ను బ్రోవుమా♦కలుషహారిణీ ♦ భువనభరణీ రుక్మిణీ ॥అ॥ త్రిభువనరాణీ త్రిలోకసుందరి ♦ త్రిలోకసంచారిణీ♦ రంగరాణీ వందనం వందనం వందనం ॥అ॥ కనకవజ్ర కిరీట ధారీ ♦ జనకపురీసుత సుందరిరాణీ♦జ్ఞానానంద స్వరూపిణి జననీ పండరిపురి పట్టపురాణీ॥అ॥ నన్నుబ్రోవుమని చెప్పవుయేలా♦తన యుని బాధించడమేలా♦వూరకుండిన బిలువడమేలా♦నీనాథుడు చేసేది ఇంద్రజాలా ॥అ॥ జానకి నీమృదువాక్కులనైన జగ దీశుని కెరిగింపగరాదా ♦ దీనబంధుడని బిరుదులు లేదా♦నన్ను నేలుట ధర్మముకాదా ॥అ॥ కడపపురంబున నున్నానమ్మా♦ కలిమిబలిమిలిచ్చి పోవవమ్మా ♦ నారనాముడు నమ్మినందుకు నటనజూపక రక్షించవమ్మా ॥అమ్మా॥



# కృష్ణలీలలు

గో॥ అమ్మా! తనయుని దుడుకులు తెల్పెదమె, తల్లీ! తనయుని తప్పులు తెల్పెదమె; రాచ బిడ్డడనుచు మేము వెరచి చెప్పలేము నీతో, చిన్నవానికి పిచ్చిచేష్టలు కొంటె కాండ్రెవ్వారు నేర్పిరి ॥అ॥

య॥ అయిదుయేండ్ల బాలుడు వాడిన్ని పనులు సేయ నేరడు, మరుగు బెట్టగనేల నాతో మర్మములే వేగ విప్పి భామ, దాచగనేలనే దాచగనేలనే ॥భా॥

గో॥ నిన్నమాపటివేళ మాకన్నె చిన్నదాన్నిబట్టి, కన్నతిప్పలుబెట్టి పెదవులు కొరికి పరుగి డొచ్చినాడు ॥అ॥

య॥ యేలరాకృష్ణయ్యా! గొల్లభామల ఎంగిలి పెదవులు యేమిరుచియని కొరికినావుర, యెంతకొండకొడవన్న కృష్ణా భామలపై నీకు చలమేలరా ॥కృ॥

కృ॥ చక్కని శ్రీకృష్ణ రమ్మని, చిక్కితిపి నీముద్దు తెమ్మని, రక్కసివలె ముద్దుపెట్టితే, వొక్కపల్లిటు పోకె నేమొ, తెలియదేతల్లి తెలియాదే॥

గో॥ పెరుగు చిలుకుచుండగా నామరుగున నిలుచున్న క్రిష్ణుడు, పెరుగుచారెడు నించుకొని జుర్రిపరుగిడి పోయినాడు, అడుగావే తల్లి అడుగావే॥

య॥ అడిగినంత వెన్ననీకు పెడుదునే మనయింట్లో లేదా, దుడుకుతనమున పొరుగిండ్లకు దొంగిలితినబోవనేల క్రిష్ణా, సడుచులపై నీకు చలమేలనురా॥

క్రి॥ దేవరాకు పెట్టవలెనని యీవరా కనుకొంటు యుంటిరి, ఆదేవుడేమొ జుర్రిపోతే తెలియకానామీద పెట్టిరి తెలియాదే ॥తల్లి॥

గో॥ నిన్నమాపటివేళ మా కన్నెది జలకంబులాడగ అందు యెవ్వరులేరు దానం బివ్వుమని చెయ్యొగ్గినాడు అడు గావే తల్లి అడుగావే॥

య॥ ఆడవారు జలకమాడగ మొగవాడవు యేల బోతివి, దూడపిల్లను దానమిమ్మని అడుగవలసినదేమియున్నది క్రిష్ణా పడుచులపై నీకు చలమేలనురా॥

క్రి॥ పండ్లుపండిన కిత్తలీచెట్లుండగా అసందుకే నొక, పండు యిమ్మని చెయ్యొగ్గితి రెండోది యరుగనమ్మ తెలి యాదే॥

గో॥ బట్టలోపల కట్టుకున్నవి పండ్లుయేమిటి వంటుకుచ ములు, గట్టిగా బిగబట్టి దీండ్ల కరిచెంతని అడిగినాడు, తల్లీ తనయుని దుడుకులు తెల్పెదమే॥

య॥ యేలరాక్రిష్ణయ్య గొల్లభామలాపాలిండ్ల బట్టుక, యేమేమేమొ చేసినావట యెన్నటికి బుద్ధిరాదాక్రిష్ణా॥ ప॥

క్రి॥ పండు అంటేపట్టితి, పాలిండ్లు అంటే విడిచితి, పాలిండ్లు గిండ్లు యెరుగనమ్మ, పగయనాపై చెప్పుతారు దెలియాదే తల్లి॥

గో॥ గొల్లభామలంతగూడి చల్లలమ్మనుబోవుచుండగ, చల్ల బానకు సుంకమిమ్మని చిల్లులూపడగొట్టినాడు అడుగావె తల్లి ॥

య॥ యేమిరామకృష్ణయ్యా! గొల్లభాములు చల్లలమ్మ బోతె, చల్ల బానకు సుంకమిమ్మని చిల్లులూపడగొట్టినావట కృష్ణా ॥భా॥

క్రి॥ చిల్లులూగ సమయమున, వడగండ్ల వర్షమొచ్చి బానలు, చిల్లులూ పడగొట్టెనేమొ, చిల్లరాపను లెరుగతల్లి తెలియాదె తల్లి॥

గో॥ నోటినిండా విడెమువేసుక, సీటుగానిలుచున్న కృష్ణుడు, దారిపోయే చిన్నదానిపై సూటిగా వుమ్మేసినాడు ॥అ॥

య॥ తమ్మయని చిన్నపాపపై వుమ్మేస్తివట గోపాల కృష్ణా, చిల్లరాబుద్దూలు నీకు కొంటెకాండ్రెవ్వారు నేర్పిరి క్రిష్ణ ॥భా॥

కృ॥ వెండికొయ్యా నూదుకొంటూ, వేడుకాతో ఆడుకుంటు ఆటబడినకావరాన గోడపై వుమ్మేస్తితల్లి ॥తె॥

గో॥ గొల్లభామలంతగూడి, స్నానమాచరించేటప్పుడు చీరెలన్నియు తీసుకొని చెట్టుపై గూర్చుండినాడు ♦ తల్లీ తన యుని తప్పులు దెల్పెదమె ॥అ॥

య॥ యేలరాక్రిష్ణయ్యాగొల్లభామలుస్నానాము జేయగ చీరెలన్నియు తీసుకోని చెట్టుపై కూర్చుండినావట క్రిష్ణా ॥ప॥

క్రి॥ చెట్టుపై కూర్చుండినేను పండుతినే సమయమందు, సుడిగాలివచ్చి చీరలన్నియు చెట్టుపైబడ నేసెతల్లి తెలియదె తల్లి తెలియాదె॥

కావడిచిందు జంఝూటి-ఏకతాళము

పండారిపురి జేరరెండీ మరి ♦ పుండరీకునిజూడరండీ ♦ ఓ సాధులారా ♦ ఓభక్తులారా♦అండజేరి తుకారాముల వేడగ♦ రండీ♦రండీ ♦ ఓసాధులారా♦ఓ భక్తులారా ॥పం॥ సంతతుకారాముడయ్యా ♦ శ్రీశంకర అవతారుడయ్యా ♦ సంతసంబుతో మన చింతలన్నియుదీర్చు ॥ప॥ ఉద్ధవుడై ద్వాపరమునబుట్టె♦ మరి బౌద్ధుడై కలియుగమునబుట్టె ♦ సద్దులేక నామదేవుడై పుట్టెను♦ఓసాధులారా♦ఓభక్తులారా ॥పం॥ నిజమైన తుకారాముండు♦మరి♦జగతి భజనలో నేయుండూ♦నిజభక్తులా వెంట అండాబాయకుండూ ♦ ఓభక్తులారా♦ఓసాధులారా ॥పండా॥ మండలమున దివిపురిలో మరి ♦ దండీగా దేవుడై యుండూ ♦ పండారీ భజనల తాండవామాడించు ॥పండా॥ నవనీతచోరుని గొలచి నారాయణదాసుబ్రోచీ ♦ అవనికడపాపురిలో ఆటలాడించేను ॥పం॥

## 70. భైరవి ఆదితాళం

ఆకలే ఆకలే ఆకలే అమ్మ ఆకలే॥ఆ॥ అమ్మరో కాళింగ వద్దకు పోయెదను వేడూకతో ♦ ఆనతియ్యావె తల్లిరో ఆనందముగ కడుభక్తితో ॥ఆ॥ జాగుసేయక యీాగదే నావెన్న ముద్దను ప్రేమతో, తాళజాలనే బాధకు తల్లిరో క్షుద్బాధకు ॥ఆ॥ కడపనుండి పండారికి కడుశీఘ్రమే నేనేగెదన్♦దాసుడగు నారాయణుని రక్షించుటకు నేనేగెదన ॥ఆకలే॥

## 71. కరహరప్రియ-ఏకతాళం

కాళింగివద్దకు నీవు పోవద్దురాక్రిష్ణా ॥కా॥ పోవద్దురా క్రిష్ణా పోవకురా కణ్ణా॥కా॥ బాలూరా జంపూ పెద్దపాము

న్నదిరాక్రిష్ణ♦కన్నాకొడుకువనుచు నిన్ను మన్ననాతో జూచి నంత ♦ కొంటెచేష్టలెల్లా చేస్తూ తుంటవాడవై తివేరా ॥కా॥ యెన్నెన్నో నోములునోచి నిన్ను కన్నందువల్ల♦సాటివారిలో నన్ను చిన్నతనము జేతువేరా ॥కా॥ నారాయణదాసుని వీడిపోవద్దురారంగా ♦ ఈకడపాపురి భక్తుల బాసిపోవద్దురా రంగా ॥కా॥

## 72. సావేరిరంగా-ఆదితాళం

జన్మలియారే భగవాన్ ♦ ఆజ్ కు జన్మలియారె భగవాన్♦జన్మలియారె క్రిష్ణజి జన్మలియారె ♦ రంగజి శంఖచక్ర గద పకడకర్ దుర్జన్ కుధర్ దేనెవాస్తే ॥జ॥ వైకుంఠపురసె ఆయేజి ♦ దేవకి గర్భమెకెలేజి ♦ సూర్యతేజసె బడాకుషిసె ♦ భక్తన్ కు బచానెవాస్తె ॥జ॥ పండరిపురిసె ఆయేజీ కడపాపురి మేతేలేజీ♦జండాపకకర్ నారాయణకు బాచానెవాసై ॥జ♦

## 73. మాయామాళవగౌరి-త్రిశగతి

గోవులక్షీరమూ యిదిమధుర పానమూ ♦ మధురపానమూ యిది భక్తిసారమూరంగ॥గో॥ వేదసారమూ యిదిముక్తి మార్గము ♦ ముక్తిమార్గమూ యిది బ్రహ్మానందమూ ॥గో॥ రంగనితీర్థమూ ఇది భజనపానమూ♦పండరిభక్తులుతరచితీసిన భక్తిసారమూ ॥గో॥ జిహ్మాపానమూ పరబ్రహ్మరూపమూ ♦ పరమయోగులకెల్ల క్షుద్బాధపానము ॥గో॥ కడపపురమూ యిది పరమపారమూ ♦ నారాయణదాసుడు దెల్పిన వైకుంఠ క్షేత్రము ॥గో॥

## 74. సావేరి-ఆదితాళం

వ్రేపల్లెవాడలోనా గోవర్ధనగిరిలోనా ♦ బలుగుడాడెరా రంగడు బలుగుడాడెరా॥వే॥ బృందావనమున పడుచులతోడ♦

నందనవనమున భక్తులతోడ ఆనందమాడెరా రంగడు♦ఆనంద మాడెరా ॥వే॥ ద్వారకపురామందు ద్వాదశిదినమందు ప్రబంధమాడెరా రంగడు ప్రబంధమాడెరా ॥వే॥ పండారి క్షేత్రములోన చొకమేళ సన్నిధిలోన ♦ భుజించి ఆడెరా రంగడు♦భుజించి పోయెరా ॥వే॥ శ్రీకడపాపురమందు నారాయణుని హృదయమందు ♦ నిండియుండెరా రంగడు నిండి యుండెర ॥వే॥

## 75. కావడిసిందు-జంఝూటి

ఓ రంగభక్తులారా వలదువైరమూ అయ్యా వలదు వైరమూ ॥ఓ॥ పృథివిలో వైకుంఠపురము పండరి క్షేత్రమూ♦ క్షీరసాగరముబోయి చంద్రభాగతీరమాయె♦వలదు వైరమూ అయ్యా వలదువైరమూ ॥ఓ॥ జగతిలో శ్రీవిష్ణుజన్మించి రంగడయ్యె♦వలదువైరము అయ్యావలదువైరము ॥ఓ॥ శంఖచక్రములు నామజ్ఞానదేవులైరి♦సక్కుబాయి ముక్తాబాయిముక్తి కాంతలైయుండిరి♦వలదువైరము అయ్యావలదువైరము ॥ఓ॥ ఆదిశేషమూర్తియె అవనిపుండరీకుడయ్యె ♦ అవతరించి శంకరుడై అవని తుకారాముడయ్యె ♦ వలదువైరము అయ్యా వలదు వైరము ॥ఓ॥ తడవులేక కడపపురి పుడమి పరమపాదమాయె♦గడియలోన పండరిభక్తులు పుడమి భక్తిభుక్తులైరి♦ వలదు వైరము అయ్యా వలదువైరము ॥ఓ॥

## 76. తెమ్మాంగువర్ణ మెట్టు-తిశ్రగతి

భక్తులారా మనమందారమూ ♦ గూడివేగ పండారీనాథుని వేడుదమా♦పాండురంగని దర్శింతమూ ♦ విఠలారాయుని సేవింతమా ॥భ॥ శ్రీరంగధాముని కస్తూరిరంగని ॥భ॥ అరవింద

లోచనుని ఆపద్బాంధవుని ♦ ఆనందమూగ మనము భజియింతమా ॥భ॥ వేణుగానలోలునీ వేమారుమనమంతా♦వేడూచు పాడూచు ఆడుదమా ॥భ॥ పరమపురుషుండూ పండరి నాథుండూ♦కడపపురమందూ నిలిచియుండూ॥భ॥ భక్తులారా మనమందారమూ గూడి ♦ వేగగోపాలక్రిష్ణుని పాండురంగని విఠలరాయుని♦ఆ దేవదేవునీ ననుగన్నతండ్రిని♦మహానుభావునీ వేడుదమా ॥భ॥

## 77. గరుడధ్వని-త్రిశ్రగతి

నందనంద గోకులనడి ♦ నవనీత చోరనడి ♦ మెంగలువం దైవనడి♦యశోదబాలనడి ॥నం॥ కాళింగిమర్దనడీ♦కంసాసంహార నడీ♦ గాండీవసేన్యనడీ ♦ కల్యాణక్రిష్ణనడీ ॥నం॥ దాశరథానంద నడీ♦దానవసంహారనడీ ♦ వారధీబంధానడివైకుంఠక్రిష్ణనడీ ॥నం॥

## 78. భింప్లాస్-ఏకతాళం

ఇదేమంచి సమయమురారా ఓపాండురంగ ♦ యిదే మంచిసమయమురారా ॥ఇ॥ భక్తభక్తులు మదివలచిన ఘరచితివో ఓపాండురంగ ॥ఇ॥ తామస మింకనువలదు వేమారు నిన్ను నేవేడుదు♦యేమి తోచదాయె మదికి♦యేమని తెల్పుదునూ రంగా॥ఇ॥ ఆసించినామయ్యా మమ్ము♦మోసము చేయకుమయ్యా♦వాసిగాను కడపపురము పండరిపురము ♦ విఠలరాయ నారాయణుడయ్యా ♦ జాగేలనయ్యా ♦ చలమేలనయ్యా ఓ రంగయ్యా అఅఅ॥

## 79. ఫీల్-ఏకతాళం

ఏలరారంగా మోముజూపవేలా♦నీమోముజూపవేలా తామసమువలదురంగా మోముజూపవేలా ॥ఏల॥ సరివారిలో

నన్ను చౌకజేసెదవుగదర యింతపంతమేల ♦ పండరినాధ బ్రోవర పంకజనాభ బ్రోవర♦కోపముఁవలదుర రంగ ♦ మోము జూపవేలరా ॥ఏల॥ సద్దూచేయకకృష్ణ ముద్దిడరానదేలరా ♦ కడపపురివాసుడా నారాయణునీ ధీరుడా♦మోసముచేయకురా రంగ ॥ఏల॥

## 80. హిందూస్తానితోడి-త్రిశ్రగతి

నను వేగ బ్రోవనయ్యా నారసింహా♦నను వేగ బ్రోవనయ్యా నారసింహా ♦ హారి నారాసింహా యేర నారసింహా ఓ ॥నను॥ తల్లిదండ్రీనీవె ♦ దాతాదైవమునీవె దయతోడనన్ను బ్రోవు నారాసింహా హారి♦దయతోడ నన్ను బ్రోవునారసింహా హారి ॥న॥ మాయావలలోజిక్కి మందాభాగ్యుడనైతి ♦ మట్టు మాయలోబెట్టకు మాధవా♦ఓనారసింహా హారి ॥నను॥ ధరలో నారాయణదాసుని దయయుంచి ♦ బ్రోవావయ్యా దరిజేర్చు మాధవా నారసింహా హారి ॥న॥

## 81. హిందూస్తాని కాఫీ-ఆదితాళం

పతితపావనా పండరినాథా♦పండరినాథా పండరినాథా బ్రోవరా ॥ప॥ ఆపద్బాంధవ అనాథరక్షక♦ఆదరించుమూ అతి వేగ♦అతివేగా♦పాండురంగా ॥ప॥ హేదయాళూ హేకృపాకర రంగా♦నన్ను బ్రోవనురావా అరమరసేయక ♦ తిరుపతి యేడు కొండలా వేంకటేశా♦హే దయాళూ హే కృపాకర స్వామి గోపాలరావా ♦ మహానుభావ పాండురంగ విఠలరాయా ॥ప॥ తల్లిదండ్రియు గురువునీవే యని కృపాయుంచి బ్రోవవేరా ♦ కోమలాంగ కోపమేలా కోటిస్వరూప ॥పతి॥

## 82. హిందూస్తాని-తోడి

పండారిపురవాస ఓ రంగరంగా ♦ పండరిపురవాస పాలించు శ్రీనివాస ॥పం॥ కస్తూరిరంగా రారా♦కావేటిరంగ రారా ♦ కఠినమింతయేలరా ♦ కారుణ్యరంగా ॥పం॥ సృష్టిలో నీకన్న యిష్టాదైవములేదూ ♦ యిష్టాముతోడ మా♦కష్టము లన్ని దీర్చుమన్న ॥పం॥ ధరకడపపురివాసా ♦ కమలామనో హర-నారాయణదాసుని మొరవినిప్రోవరా ॥పం॥ మొరవిని ప్రోవరా ॥పం॥

## 83. కాఫీరాగం-ఏకతాళం

పరమదయాకర పాలించరావేర ♦ కరుణించి నన్ను బ్రోవర ఓ పాండురంగా♦కరుణించి నను బ్రోవరా ॥పర॥ నీల మేఘశ్యామ నిన్నే నమ్మితిరంగ ♦ కరుణించిననుబ్రోవరా ♦ ఓ పాండురంగా♦కరుణాతో ననుగావుమా ॥పర॥ తల్లిదండ్రివినీవె దాతదైవము నీవె♦దరిజూపిననుబ్రోవుమా♦ఓ పాండురంగా♦ దరిజూపినను బ్రోవుమా ॥పర॥ ధరణి కడపయందు నార నాముని స్థానమందూ నిలచి ఆటలాడిపోవరా ♦ ఓ రంగనాథా నిలచి ఆట్లాడిపోవరా ॥పర॥

84. చెలోపండరీశజావో రకుమదేవివారో♦పావో రకు మదేవివారొపావొ♦రకుమదేవి వారొపావొ ॥చె॥ డోలేనివా లీలాకానా♦మానా తేదేసామాదానా ♦ సంతమహంత హేంతిల బెటీతుకామానె మాజాబాగ తీర్థసె హేతాసర్వసుబాసె ♦ బాండారె బాండారె ॥చె॥ జన్మనహీరేఆనకా ♦ తుకారామ మాజేబాగా ॥చెలో॥

### 85. కాఫీ-తిశ్రగతి

నిన్నె నమ్మినారా ప్రసన్న పాండురంగా ♦ కన్నతండ్రి రారా నాకాంక్షితంబులన్ని దేరా ॥నిన్నె॥ నిజముగనీకన్న యేదిక్కు లేదురంగన్న ♦ గ్రక్కున మాదోషముల్ ద్రొక్కు మన్న ♦ నిక్కముగ ॥నిన్నె॥ కడపపురామందు కస్తూరిరంగా మాయందూ ♦ నారాయణదాసుని కోర్కెలెల్ల కృపనొసగి ప్రోవు, భక్తిముక్తి ॥నిన్నె॥

### 86. కమాజురాగం-ఆదితాళం

రారరంగరారా గోపాలరారా గోవిందరార ♦ గోపాల రార గోవిందరార యిందీవర ॥రార॥ మురహార నరహార మొరవినవేర ♦ విఠలరార విఠోబరార ♦ విఠోబరార గానలోల ♦ హరిహరి హరిహరి యనుచున్ ♦ కరివరదాయని భజియింపు చుందున్ జాగేలరా జాగేలరా ♦ జాగేలరారంగ జాగేలరా ॥రా॥ కడపపురమునీకు నెలవాయెనా ♦ యీపుర భక్తులు నీకు ప్రియమాయెనా ♦ నారాయణదాసుని మొరవినవేర ♦ మొరవిన వేర మొరవినవేర కరుణాకర ॥రా॥

### 87. సింహేంద్రమధ్యమము-ఏకతాళం

విటలరారా పాండురంగ పాండురంగా సద్గురురంగా ॥వి॥ తల్లిదండ్రి గురువునీవె దాతవునీవె దైవమునీవె ॥విట॥ కేశవ గోపాలరార గోపాలరార గోవిందరార శ్రీరంగరారా ♦ శ్రీరంగ ధాముని ♦ శ్రీవిటలరాయుని ♦ శ్రీగంధములచే మిము చామంతి పూలచే పూజింతురారా ॥విట॥ వాసిగ శ్రీకడపాపురము మీస్థానము మీస్థానము భక్తులబ్రోచుట భక్తుల కరుణించుట మీభారమున్న దేరా ॥విట॥

భక్తూలపాలి దేవుడా అను వర్ణ మెట్టు

రండి రండీ భక్తూలారా! పండారిజూడ రండివేగా సాధూలారా ॥రండి॥ మండలమున పండరిపురిలో ♦ నిండియుండిన ప్రభువునుజూడ ॥రండి॥ నివర్తిజ్ఞాన దేవులు సోపానముక్తా బాయి నిజభక్తులూ♦అవని భక్తులకెల్ల వేగ ఆదరించ నిలచినారట ॥రండి॥ జ్ఞానమునొసగే జ్ఞాన దేవులూ ♦ అజ్ఞానముగొట్టి ఆదరించే ఆనంద దేవుడూ ♦ మానసంబున రంగనినిలిపి మహిమలు జూప వెలసినాడట ॥రండి॥ మహిలో జ్ఞాన దేవుడే రంగడు ♦ ఇహలోకమందు మహిమలు జూపిన మహానుభావుడూ ♦ మహిమముతో వేదాలుచెప్పి మందమతులకు బుద్ధులుగరిపెను ॥రండి॥ అవని ఆనందిపురిలోన జ్ఞానేశ్వరుండై ♦ అందమైన సన్నిధిలోన అవనిపండరి క్షేత్రము జేరి♦ఆనందముతో వెలసినాడట ॥రండి॥ శ్రీకడపపురనివాసుడూ శ్రీరంగధాముడు♦ దాసులబ్రోచే దండిదేవుడూ♦దాసానారాయణదాసునికోరకై దండి ప్రభువై నిలచినాడట రండి ॥రండి॥

88. నాదనామక్రియ-ఏకతాళం

ఎక్కడజూచిన నీదుభజనలే ♦ యేమనిబొగడుదు విఠలన్నా♦యింకేమని దెల్పుదు రంగన్నా ॥ఎ॥ ధ్వజముబట్టుకొని భక్తిచే మిమ్ము♦భజనచేయుదురంటా ♦ మీపాదభక్తులంట ♦ మిము నమ్మిగొల్తురటా♦కరతాళంబుల నాదధ్వానులతో ॥ఎ॥ రంగువేసినా బట్టకట్టుకొని గుట్టు తెలియరంటా ♦ నీ దృక్కునిలుపరంటా ♦ నారనాముదునింటా ♦ మిమ్ముకన్నులారగంటా♦ మరిచేసేవూ తంటా హరి ॥ఎక్కడ॥

### 89. హిందూస్తాని కాఫీ-తిశ్రగతి

మమ్ము బ్రోవ రావదేలరా ♦ వో పాండురంగా ॥మ॥ చంద్రభాగతీరమందు ♦ పండరిపుర ఆలయమందు ♦ అందముగా నిలిచినావుర విఠాలరంగా ♦ అందమూగ నిలిచినావురా ॥మ॥ భీమనదీతీరమందు ♦ పుండరీకుని సన్నిధియందు ♦ అందమూగ నిలిచినావుర ♦ ఆయిటికపైన అందమూగ నిలిచినావురా ఓ పాండురంగ॥ ధాత్రి శ్రీకడపపురము రంగ నివాసిపురము ♦ వెలసివేగ నాటలాడరా ఓపాండురంగ ॥మ॥ భక్తులతో గూడ వెలసి ఆటలాడరా♦ఆటలాడరా నారనాముని గూడి ♦ చెలగి వేగ నాట్యమాడరా॥

### 90. కావడిచిందు-ఏకతాళము

గోపాలనందబాల శ్రీలోల రాధాలోల ఓబాలగోపాలా బాల♦ఓరోరి బాలా♦నాబాలగోపాలబాలా ॥గో॥ మలమూత్ర ములకొంప మూలాము తెలియక♦కాలాముగడపితిరా, దేవా♦ యేప్రొద్దు నీభజన చేసిచేయక యుంటి తలచాక నేనుంటిరా ॥గో॥ ఆశా అనేపిశాచము బట్టినే పిల్లారాటము చేసితిరా, మోహజ్వాలములోబడి, జ్ఞానము తెలియక స్త్రీలోలుడై తిరిగి తిరా ॥గో॥ పండరీ పురివిడచి పద్మాపురమువొచ్చి ♦ నారనా ముని హృదయములోజొచ్చి ♦ ఆనందం ఆనందం ఆనందం బ్రహ్మానందం ఆనందాము జేసితివి గదరా ॥గోపా॥

### 91. యమునాకల్యాణి-తిశ్రగతి

ఏడానున్నాడో రంగడు జాడా తెలియరాదు ♦ ఆనాడు దొరికిన ఆచిన్ని క్రిష్ణుడు ॥ఏ॥ ద్వారకాపురియందు ద్వాదశీ దినమందూ ♦ నర్మాదాతీరమందు ఆనారాయణుండు ॥ఏ॥ ఆనం

దముగ శ్రీ కడపాపురమునందె శ్రీ చెన్నారాయుండు కరుణాకటాక్షుండు ॥ఏ॥

92. శంకరాభరణం - ఏకతాళం

అబితుమే దయాకరో శ్రీరంగరంగనాథ కహాఁనెవాలె తుమే ద్వారకనే చెలే ఆయె నిజమందిరమే చనువాయె తుమే పండరిపుర తెరవాయో జీభక్తకుపాలనెవాలె ॥అ॥ తుమే విదర్భపురిచెలే అమె రకుమాయి దేవికులాయె చాయోఁతో కడర్ అమే జీభండఖరానెవాలె ॥అ॥ తుమే పద్మపురిశె ఆయె భక్తకుబచానె ఆయె భాండారకరో గోపాలజీ నారాయణకు బచానెవాలె ॥అ॥

93. హిందూస్తానితోడి - ఏకతాళం

ప్రభు తేరాబికాకీహు ప్రభు తేరాబికాకీహు ॥ప్ర॥ పండరీమె పుండరీకకు ద్వారకామే రకుమాయకు ఆనంద హూకరామేజి రంగ జీకృపాకరో ॥ప్ర॥ భక్తకబీర భక్తకు ఘూరాకుంభరదాసన్‌కు బచానెదిరెశె ఆమ్మె జగతుమే ఖ్యాతి బసూవాతె ॥ప్ర॥ విఠేలవితాలా కహెంతె పద్మాపురీమె ఖడరేశె నారాయన్‌కు సాతతేకే భజనకరే విఠలనామాసే ॥ప్ర॥

94. దేశిరాగం - ఏకతాళం

రంగ రంగ రంగ రంగ రంగ నన్ను బ్రోవరా నంద కుమారా మమ్మూ నరవర బ్రోవరా ॥రం॥ మీ నామస్మరణ భజనకంటె మధురమేది లేదురా మధురమేది లేదురా మరవక ప్రోవరా ॥రం॥ యేదీనీసెలవయ్యా యేతావునున్నావయ్యా విఠల విఠల దెల్పవయా యేమని పొగడుదుమయ్యా ॥రం॥ ధాత్రికడప పురములోన నారనాముని హృదయములోన

నిండియుండి ఆనందించరా ♦ ఓ రంగనాథా నారాయణహరీ బ్రోవరా ॥౮౦॥

౯౫. శంకరాభరణం-ఆదితాళము

వేరలా ఏరలా బ్రోవరారా ♦ బ్రోవసమయంబిదేరా ♦ కామితార్థములు యిచ్చి కరుణతో మము బ్రోవరా ॥వేర॥ తల్లి తండ్రి నీవే యనుచు తలచియున్నవాడరా ♦ కల్లగాదు నన్ను బ్రోవ కేలనింత యేలరా ॥వేర॥ పతితపావన భవవినాశక పంతమేల బ్రోవరా ♦ సతతము నీ సేవకులకు స్మరణ చేయుచుంటిరా ॥వేర॥ ధరణి కిడిపపురములోన ధాతవై యున్నావురా ♦ సేవకుడను బాలకుడను నారసాముని బ్రోవరా ॥వేర॥

౯౬. పీలు - ఏకతాళము

ప॥ హరినారాయణ గోవిందాయని హరిభజించే దెన్నటికో ♦ హారకాంతలను తెల్లులకిటుగ వర్ణించే దెన్నటికో ॥హరి॥ ♦ పండితవేద ధనసపరిషుర విధములు ప్రస్తుతించే దెన్నటికో ♦ పడతులు మరిగ మోహబంధములు వదలించే దెన్నటికో ॥హరి॥ ... నికజాత్తుని సమ్మోహ భజించే దెన్నటికో ♦ కిడిపపురీశుని ... పొగడే దెన్నటికో ॥హరి॥ ... మార్గించెడి ... దెన్నటికో ♦ ... దీనదయాళుని నారాయణుని ... దెన్నటికో ॥హరి॥ ॥౧౦॥

౯౭. హిందూస్తాని ఫకీ - తాళము

... కేశవ ... రంగా ♦ ... కేశవ ... ♦ దీనులరక్షింప బిరుదు, ... దేవదేవ ॥కే॥ కరిరాజును గాచి యాశిలను నాతిగ జేసి మారీచుని తెగవేసి ఆమగువతో మాటలాడిన బిరుదు

॥చ॥ స్తోత్రసేను పఠియించి ... యోగము గాంచి ॥ సకల లోక నాయక శుభదాయక రంగనాయక ॥సీ॥ రంగ నిమ్ము విడచి మేము యెటులుండ ... పురుష ... మిమ్ము బాయ ... నారా ... ॥నీ॥

98. [illegible] అను వర్ణమెట్టు

[illegible]

[illegible]

99. రామరఘురామ పరాత్పర అను వర్ణమెట్టు

నందనవనమ్మున ... బృందావనమున ... రంగ నితో మురిపెము లలరగ మురళిగానము ... కోరికతో కోలాటలాడిరి కోరి భజించిరి ఆనందముతో సన్నుతాంగుని ... యనుని భజియించి ఆడిరి రంగనితో భజగోవిందరి గోవిందయని కోరి భజించిరి వేడుకతో ॥నంద॥ ... నవనీత చోరుని వేడుకతో

హారే అనంతా పండరినాథా యని పాడెను హరి ఆనంద ముతో ॥నం॥

100. శంకరాభరణం. - ఏకతాళం.

రాధేగోవిందక్రిష్ణ ♦ రాధే గోవిందగోపాలా గోపాలా♦ గోపాలా గోపాలా గోవిందగోపాలా ॥రా॥ కరతాళములుబట్టి కాలియందెలుగట్టి, ఘల్లుఘల్లు నే. నాదబ్రహ్మాం. ♦ గోపాలా గోపాలా గోవిందగోపాలా ॥రా॥ మోడిసేయుట తగున అడి పోవుట తగున♦గోపాలా గోపాలా గోవిందగోపాలా ॥రా॥

101. మమ్ముబ్రోవ రావదేలరా ♦ ఓరంగనాథ ♦ శ్రీ రంగనాథా ॥మ॥ చంద్రభాగతీరమందు పుండరీకుని ఆలయ మందు♦అందమూగ నిలచినావురా ♦ ఓవిఠలరంగా♦అందమూగ తెలసినావురా ॥మ॥ తింత్రిశాళీవృక్షమందు తిరుమాలకొండ యందు ♦ ప్రభుడవై. వేంచేసినావురా ♦ ఓరంగనాథ ♦ నిక్క మూగ వెలసినావురా హరి ॥మ॥ శ్రీకడపాపురమందు కేశవ స్వామి సన్నిధియందు♦దండిగానుండినావురా ॥మ॥ నారాయణ దాసుడట నీదాసులకు దాసుడటా♦దారిజూపి దయజూపరా ♦ ఓ రంగనాథా ॥మ॥

102. సురటి-ఏకతాళం

బృందావనలోలుండవై యింద్రాదులు నిన్ను గొల్వ♦ సందేహంబేలరా♦క్రిష్ణా ♦ సందేహం సందేహం రంగా ॥బృం॥ కఠినీగాచిన కరుణజూపి కాపాడరారంగ ♦ కలుషహారణ నిరంజననిష్కళంక నిర్వికార ॥బృం॥ పన్నగేంద్రాశయన రంగ ♦ పంకజనాభ పండరిరంగ ♦ భక్తబృందములకెల్ల ♦ వెదజల్లునను

నీదు భక్తిమెల్ల ॥బ్రం॥ కఠినముంచాబోకు ధాత్రి కడపపురీ
శరంగనాథ నారాయణదాసుని చింతదీర్చి బ్రోవరాదా ॥బ్రం॥

## 103. ఆనందభైరవి - ఆదితాళం

ప్రణుతింతునయ్యామిమ్ము, రంగనాథ ♦ మిమ్ము నమ్మి
భజింతునయ్యా రంగనాథ ॥ప్ర॥ ఆడెదాము పాడెదాము
అరమరసేయుబోకు ♦ ఆలకించి బ్రోవుమయ్య రంగనాథ ॥ప్ర॥
కరివరదుడ నీవెగాద రంగనాథ ♦ మమ్ము కాచిరక్షింపుమయ్య
రంగనాథ ॥ప్ర॥ సేవాకులమూ బాలాకులమూ ♦ సేవాజేసెద
మయ్యా ♦ సేవజేయు విధము దెల్పు రంగనాథ ॥ప్ర॥ అగుడు
చేయకు క్రిష్ణ రంగనాథ ♦ నన్నాదరించి కావుమయ్య రంగనాథ ♦
సాంసాక్షు మిమ్ము సన్నుతింప వశముగాదు ♦ సమయ మిదె
ప్రోవుమయ్య రంగనాథ ॥ప్ర॥ కడపపురమునందు రంగనాథ ♦
నారాయణదాసుడు రంగనాథ ♦ మీ భక్తులకు భక్తుడయ్యా
రంగనాథ ♦ మాకుముక్తి బాటజూపవయ్యా రంగనాథ ॥ప్ర॥

## 104. నామావళి

శ్రీరంగనామమె ♦ యానందం ♦ భక్తులనామామె ఆనందం
శ్రీకృష్ణనామమె ఆనందం ♦ మాధవనామమె ఆనందం
కేశవనామమె ఆనంద ♦ గోపాలనామమె ఆనందం
గోవిందనామమె ఆనందం ♦ శ్రీహరినామమె ఆనందం
పండరినామమె ఆనందం ♦ విఠలునినామమె ఆనందం
పండరిపానమె ఆనందం ♦ పండరిభజనే ఆనందం
రఘువరనామమె ఆనందం ♦ ఆనందమే ఆనందం ॥శ్రీ॥

105. కేదారగౌళ-ఆదితాళం.

రాధే గోవిందక్రిష్ణ♦రాధే గోపాలక్రిష్ణ ♦ రాధే గోవింద రాధే ♦ గోపాలరాధే ॥రా॥ కోలాటలాడుదాము ♦ గొబ్బి యాటలాడుదాము♦కోరిభజించేదాము గోపాలా ♦ పండరినాథ గోపాలా ♦ పాండురంగగోపాలా ॥రా॥ భక్తివైరాగ్యంతోటి శక్తి యుక్తులతోటి వేడీమన మాడుదాము గోపాలా గోపాలా గోపాలా గోవిందగోపాలా॥రా॥ నారాయణదాసుడు భక్తులసేవకుడు ♦ విఠలనాథుని బాంధవుడు ♦ విఠాలె విఠాలె విఠాలె కడప పురీవిఠాలె॥

106. అపనాతసా అను వర్ణమెట్టు

గోపస్త్రీలులార మనము♦ గొబ్బియాటలాడెదమా ♦ గొబ్బియాటలాడెదమా ♦ కోలాటలాడెదమా ♦ కోరిభజించెదమా♦కోరికలీడేరగనూ॥గోపికలు తన్నుప్రేమం బ్రకాశయనూని♦ పండరినాథున్ని పల్లుమార్లు వేడెదమా♦ పంతముతో నా డెదమా ॥గో॥ తోడి బాల్యార్లగ్గాడి జూడ ఆనందముగా పాడెదమా ♦ వేడుకలరనాడెదమా♦భక్తితోడ ॥గో॥ నారాయణదాసుని మొరవిని కడతేరరయ్యా♦కడపపురనివాసుని శ్రీరంగధాముని ॥గో॥

107. శ్రీరామనామం ఉత్తరమైనా మరువారి అనే వర్ణమెట్టు శ్రీ

సూటి యేనమద క్షేత్రములేదిరిగి ♦ సాట్యశేషశ్రీనివాస నామ దేవుడయ్యా♦నాట్యమాడిన సామదేవుడయ్యా♦ కోటిన జూపిన సామదేవుడయ్యా॥సూ॥ ప్రత్యక్షమై దేవుడు పాండురంగ డనుచు♦ పృథ్విపై బాటిన నామదేవుడయ్యా♦ భక్తిగలిగిన నామ దేవుడయ్యా♦మున్ముక్తి తెలిసిన ధ్యానము దేవుడయ్యా ॥సూ॥ మతులా కొల్లి॥ ప్రతిపాపాలుబాపెటివాని ♦ యమునకు జేరినవారలకుద్ధ్రే

ఘల్లుమ్యా♦మందరధరుడై న సుందరరంగని♦నమ్మికొలచిన నామదే
వుడయ్యా ॥నూ॥ నవ్ లాక్ జండాతో♦నాట్యమాడించిరి♦
నరులు దేవుడే నామదేవుడయ్యా♦నలు దేశముల ద్రిప్పి నారా
యణదాసుని♦నటనజూపిన నామదేవుడయ్యా॥నూ॥ యిడుముల
లెల్ల దీర్చి కడపపురము జేర్చి, పాండురంగని భజన గరిపి
నమ్యా♦కరుణతో ఘటికాద్రి క్షేత్రమందున నిలిపి♦కొల్లలాడిన
నామదేవుడయ్యా ॥నూ॥

## 107. మోహన-చాపుతాళం

గోపాలనిన్ను నమ్మినందుకూ♦మ్రొక్కు♦గతి దెల్పకున్నావ
దెందుకూ రంగ ॥గో॥ గోపాల మిము మేము నమ్మి గొలచితే
గోవిందా మమ్మేటుల దరి జేర్చెదవో ॥గో॥ చిత్తశుద్ధిలేక మీ
చిద్విలాసము చూడమైతిమి♦చిత్తగించి బ్రోవరా క్షీరసముద్ర
శయనా ॥గో॥ అష్టాక్షరీమంత్రతో పటనామమాశరంగా♦అరుదూగ
దొరికెనూ భాగ్యవ[illegible]♦పాప
కర్మమెల్ల పారదో[illegible]॥గో॥[illegible] వరము
లొసగి బ్రోవవయ్యా[illegible]మయ్యా♦
రంగాగోపాలా [illegible] రామం
దూననిలచి♦ ధాత్రావై జగములో వెలసిన కోమలాకర నిన్నే
కోరిభజించెదము♦కోపగించకమా♦ కోరికల్ దీర్చుము నారా
యణ చాణూరాది♦సరిహరి బ్రోవరా నమ్మితి భజియింతుమురా♦
శ్రీరంగగోపాలా॥గో॥ [illegible]
[illegible]

## 108. [illegible]

[illegible]
[illegible]

ఆడితిమి పాడితిమివిఠాలె । బడలిమేము వేడితిమివిఠాలె ॥వి॥ రక్షించసమయమిదె విఠాలె । బక్షించసమయమిదె విఠాలె॥ పండరిదరిశన విఠాలె।చంద్రభాగదరిశన విఠాలె॥వి॥ పుండరీక దరిశనవిఠాలె।పండరి భక్తదరిశనవిఠాలె । చొకమేల దర్శన విఠాలె।సక్కూబాయి దర్శనా విఠాలె ॥వి॥

సీ॥ ఇలలోన వెలలేని సింహాసనములుండ
నిటుకె యాసనముపై వెలసినావు
అనతిదూరంబున తిరుమలపురముండ
పండరిపురమున నిలచినావు
పంచభక్ష్యముతోటి పానపాయసముండ
చొకమేలింట భుజించినావు
కలికితురాగల కనక కిరీటములుండ
పట్టుపాగాలనే గప్పినావు
ఘళిర శ్రీకడపపురమున నిలిచినావు
తాళ్ళపురినుండి నారాయణుని బిలచి
భక్తజనముల నొకచోట రక్తి జేర్చి
ముక్తిబాటను చేర్చితె మమ్ము గూర్చి॥

109. శంకరాభరణం-త్రిశగతి

గోపాలభక్తులింట పోవుదమా రారా క్రిష్ణ । పోవుదము రారా క్రిష్ణ పోవుదము రారా రంగా రారా రంగా రారా విటలా రారా విఠోబా ॥గో॥ నందనందన నందనందన నందా నందా।నందానందా గోకులతీరమందు బృందావనమునందు। గోపికాపడుచులుండు చూచివత్తము రారా క్రిష్ణ॥గో॥ గోవర్ధన గిరియందు గోపాలపురమునందూ । కోలాటనాటలుండు ఆడి

వ_త్తమురారా క్రిష్ణ ॥గో॥ కడపపురమునందు నారాయణ దాసుడుండు॥పండరీ భజనలుండు చూచిన_త్తము రారా క్రిష్ణ॥

110. ఆనంద్హాహారేక్రిష్ణా ఆనందాహారే॥ఆనందహారే బ్రహ్మానందహారే ॥ఆ॥ గోపాలహారేక్రిష్ణా గోవిందహారే ॥ గోవిందాహారే భజనగోపాలహారే ॥ఆ॥ విఠా హారేరంగావిఠోబా హారే॥విఠాలరంగాహారే విఠోబాహారే॥ఆ॥ మాధవరంగాహారే కేశవరంగా॥మాధవరంగా హారే మాధవరంగా॥ కేశవాహారే ॥ఆ॥ ఆనందాకుజై బ్రహ్మానందాకుజై ॥భ_క్తకోటికి జై బోలో పండరినాథకుజై ॥ఆ॥ కడపపురికిజై బోలో రకుమామాయికి జై ॥సకూ్కాబాయికిజై బోలో రాధాబాయికిజై ॥ఆ॥

నామావళి

ఆనం. ం బ్రహ్మానందం

... ...

గోవిందం భజనగోవిందం

111. భళిరాహరి మహిమంబెరుంగగ అను వర్ణ మెట్టు

రంగనీమహిమమునూ తెలియగ॥తరముగాదు మన కుగ ఆ ఆ ఆ శ్రీ ॥రంగ॥ సలువుచునుండెడి లీలలువినగన్ ॥ చాలసంతసమానుగా యీభువిలో॥రం॥ మును తుకారాముని సదనమునకునుజని దర్శనమొసంగలేదే ॥ కూర్మదాసుడొక దారిలోన సంతాపము చొందగజని దర్శనమొసంగలేదే ॥ జయదేవుని సత్కీ_ర్తనలచే సంతృ_ప్తిజెంది పంతము నెరవేర్చలేదె॥కమలనయన కలుషహరణ కరుణజూడు దయానిధే ॥భ॥

## 112. ఫీల్-ఏకతాళం

మీపాదమే గతిమాకూ రంగ♦మీపాదమేగతి మాకు♦ మీచరణాకమలమూల చేరిభజించేదాము ॥మీ॥ దాసుల మొరవినరాదా ♦ ప్రభో దాసులమొర వినరాదా ♦ యిట్లు మోసముచేయుట నీకు మర్యాదా ॥మీ॥ యెంత వేడినకాని యింత పంతాముజేయూ మేమెందువారము రంగ ॥మీ॥ నీ దాసులకు దాసుడయ్యె నారాయణదాసూని బ్రోవురంగనాథ॥

## 113. సురభి-ఆదితాళం

పండరీనాథా పరమాదయాళో ♦ దాసూలమూరంగా♦ దయతోడ నేలుమూ ॥పం॥ భక్తులబ్రోచెడి పరమాదయా ళువు ♦ మొరలిడివేడుచుండ ♦ కరుణాతో బ్రోవరాదా ॥పం॥ పండరీభక్తుల మొర విని వేగమె దరిజేర్చుమా♦ఓ దీనదయాళో ॥పం॥ధరా పండరిభక్తా నారాయణదాసు♦ మొరాలకించియూ♦ దరిజేర్పుమూ రంగా ॥పం॥

## 114. హిందూస్తాని తోడి-తిశ్రగతి

సమయమురారారంగ సమయమురారా♦మముబ్రోచు టకు [illegible] ॥స॥ భక్తులందరము [illegible] ♦ [illegible] సంగు టకు ॥స॥ [illegible] ♦ పరమ దయాకర ప్రార్థించుచున్నాము ॥స॥ నారదుడు చెల్పినట్టి నవనీత గీతములతో ॥

## 115. [illegible]

[illegible] పండరినాథ [illegible] ♦ [illegible] ॥పం॥ భక్తులను [illegible] ♦ [illegible]

కదరా ॥పం॥ మొరలిడి వేడిసను ఆ వేళ మమ్ము బ్రోచుటకు ♦ సమయమిదె విఠలా మున్ను భక్తులను బ్రోచి ముక్తి జేర నిచ్చినటుల ॥పం॥ మోడిసేయుట నీకు తగునేరా ♦ యీ పండరి భక్తులను బ్రోవ నీకు భారమా ♦ అరవిందలోచన నా ఆపాదలను దీర్చ ॥పం॥

116. కలిలో హరి నామస్మరణ అను వర్ణ మెట్టు

హరినామస్మరణ సుఖధామ జగతు మే జీవనదో దినకా ॥హ॥ పనఘుటు ఉష్పర్ మాయాజోడి దేఖోరె ధంక-ఓ హరి రామ జీవనదో దినకా ॥హ॥ ఉమ్మర్ సాబ్బి బేటి జా తెహై ♦ [illegible] హరిదర్శన లేకెల తె ॥హ॥ దేఖోరె సాధు మేరా పండరీక జంద ♦ క్షేత్ర [illegible] ధావుడ్ కర్ కర్ [illegible] ॥హ॥

117. [illegible]

[illegible]

118. [illegible]

దారి తెల్లియని [illegible] దీ వెన్న ♦ [illegible] ॥దా॥ [illegible]

పురంబున భక్తకోటికై ప్రబలియున్నదీవెన్నా ♦ నారాయణ దాసుడు దెలిపినరీతిగ నడువనివారికి శున్నా ॥దా॥

119. సోదరనాసీత అను వర్ణ మెట్టు

దధిమర్దన జేయుదామా ♦ ఓసాధులారా♦ఓసాధులారా ఓ భక్తులారా ॥ద॥ భక్తియను భాండము దెచ్చి శక్తియను దధినిబోసి అష్టాక్షరి కవ్వముతోంచి అనుసంధానము జేసుకుంటూ ॥ద॥ రంగగీతములతోటి♦రామమంత్రాముతోటి♦తారక ధ్యానముతోటి♦తై తై తై తై తై యనుచు ॥ద॥ సుగంధాపుష్పములాతోటి♦స్వరూపానందముతోటి♦తకిటతకిటయని తాళము వేయుచు ॥ద॥ కడపాపురంబుజొచ్చి♦భక్తులధూళి దెచ్చి♦నారాయణదాసు దెల్పినట్టి నవనీత భాగములతో ॥దధి॥

120. హిందూస్థాని-ఏక తాళం

పండారి సరిక క్షేత్రనహి ♦ విఠాల సరిక దైవనహి ♦ పండారిసరిక భక్తినహీ పాపోపావారే ॥పం॥ భజన్ కసరిక భక్తినహీ♦సంగీత సరిక ఆనందనహీ♦పరమాత్మసరిక ఆత్మనహీ♦ పాపోపావారే ॥పం॥ తుకారామసరిక భక్తినహి ♦ సత్యాబాయి సరిక నారీనహీ♦చంద్రభాగసరిక గంగానహీ♦పాపోపావారే॥పం॥ కడపసరిక మహాల్ నహీ♦పండరి భజనసరిక ఆనంద నహీ♦నారాయణసరిక మాధవనహీ♦నహీనహీరే ॥పం॥

భద్రాచలంబులో అను వర్ణ మెట్టు

పండారిపురంబులో♦భక్తి వైకుంఠములో ♦ పాండురంగడూ ప్రత్యక్ష దేవుడూ ॥పం॥ పుండరీకుని అండజేరి ♦ పాండురంగడై నిలచి ♦ తాండవమాడెను పండారినాథుడు ॥పండ్రా॥ నీటుగానె ఇటుకపైన కటిహస్తుడై నిలచి♦ఆటుతున భక్తులను కోటకోటినిలిచెనూ॥పండా॥ ఆషాఢపు ఏకాదశి ఆనంద సేవజూచి ♦

ఆ చంద్రభాగ గంగలో ఆటలాడెను ॥పండ॥ ఆ ర్తితో కార్తీకమందు ♦ పూర్తిగా సేవించిన భక్తుల ఆదరించుచునూ ♦ ఆపదలదీర్చునూ ॥పండ॥ పట్టుపాగాలజుట్టి ♦ దట్టీని బిగాబట్టి ♦ మేటిజగజట్టివలెనిలచియుండునూ॥పండ॥ చెప్పనలనిగాని యా చంద్రభాగతీరమందు ♦ గొప్ప ఆలయమునందు వెలసియుండునూ ♦ పాండురంగడూ భజనలోలుడూ ॥పండ॥ పుడమి కడపపురములోన ♦ భక్తనారాయణదాసుని ♦ కోరినిలిపెను కోరికెదీర్చెను ॥పండ॥

## 121. దండకం

శ్రీమత్ పండరీరంగ కారుణ్యశ్రీరంగ శ్రీగరుడధ్వజంగా శుభాంగా కస్తూరి శ్రీరంగ జయజయారంగ విఠోబరంగావితాలరంగ కరుణాంతరంగా కరుణించవేరంగ గోపాలరంగ శ్రీరంగనాఖ్యం కడుఖ్యాతిగానుండు నీపండరిలోన నీపాదనామాన మహాభక్తసాధుల్ మహామ్మేరతల్లుల్ మహాధీరవీరుల్ మహాశక్తిధీరుల్ నీక్షేత్రమందుగ్ వసించుగ్ నసించుగ్ మరేజన్మముల్ లేకయొప్ప యోపుండరీకాక్ష యోపాండవపక్షా పాంచాలి రక్షా శిశుపాలశిక్షా నాతోటికక్షా రక్షింపదీక్షా యీ భక్తాదులగ్ నీపురంబందు జేర్చవే దేవ నందానందనబావనవనీతచోర మత్స్యావతారకూర్మావతారవరాహావతారనారసింహావతార శ్రీవామనావతార శ్రీపరశురామావతారశ్రీరామావతారకృష్ణావతారబౌద్ధావతార కల్కీకావతార మందరంబెత్తి గోపబాలురన్ కావలేదా దేవా స్తంభమునకట్టుబడిన సతిని గావలేదా దేవ చౌక మేలింట భుజించి సన్నిధిని చేర్చలేదా దేవ ఘోరమునను కరమునం దియ్యలేదా దేవదేవ దేవా నహూంగాను వేణుగళ్ లీలలతోలా గోపికాలోలనన్ను వెతలుబెట్టు

మేల్లా రమ్మా రమణాదీనబంధో నేనిన్ను బాగడంగ నేనెంతవాడ విఠల్లా విఠోబ విఠల్లా హేశాధాధివిఠల్లా మీ చరణమేన విఠలిజా విఠోబా విఠోజా నమస్తే నమస్తే నమస్తే నమః॥

122. జంఝూటి-ఏక తాళం

ఆనందాకు జై బ్రహ్మానందాకు జై ఆనందాకు జై బ్రహ్మ నందాకు జై ॥ఆ॥ పాండురంగకు జై బోలో పండరినాథకు జై ♦ పండరినాథకు జై బోలో భక్తుల ధూళీకి జై ॥ఆ॥ నామ దేవునకు జై బోలో జ్ఞాన దేవునకు జై ♦రకుమాయికి జై బోలో సకూ భాయికి జై ॥ఆ॥ కడపపురికి జై తాడిపత్రిపురికి జై నారనామ మునన్ను సత్తి స్కంధన ౦తకు జై ॥ఆ॥

123. హిందూస్తాని-ఆదితాళం మంగళహారతి

రంగ రాధాపతే మంగళం ధీరా గంభీరా శృంగార కోరా ॥రం॥ నవనీత చోరుడవు నీవేగదా రంగ ♦నందగోపాలుడవు నీవేగదా రంగ ♦నందకోమారుడు నీవేగదా ♦గొల్లల గోపాల ॥రం॥ అలరి వాడవు నీవేగదా రంగ ♦ వల్లవి దేవుడవు నీవేగదా ♦చల్లాగ మా తోడ్డ కొల్లలాడి పోర రాధాపతే మంగళం ॥రం॥ కడపాపురివాస టంకదేవుదాసరంగ ♦ దాసులకొండదాసులను మిమ్ము బ్రోచిరి ♦భక్తులందరు మిమ్ము జోకొట్టగ రంగ ♦ రాధాపతే మంగళం ॥రం॥

124. [illegible]

[illegible] ॥జై॥ [illegible]

కడపాపురమూ మాకు పానుపుమందిరమూ ♦ నారాయణుని నిష్టలపరమాపదమూ ॥జో॥

125. మేలుకొలుపు

రంగా మేలుకొనరా ♦ మేలుకొనరా పాండురంగా ♦ మేలుకొనరా ... మేలుకొనరా ... మేలుకో ... ॥రం॥ ... [illegible]

... పాలించనువేగా లేవరా ॥రం॥ విఠల్ విఠల్ యాని నాదూచు ... [illegible]

... లేవరా ॥రం॥

గద్య: ఇది శ్రీరంగేశ్వర కరుణా కలిత విచిత్ర ... నామాపుత్ర శ్రీ ... పరాశర ... భట్ట నామాత్య ప్రియశిష్య ... నారాయణ ... ప్రణీతం బయిన శ్రీ ... [illegible]

సంపూర్ణము.

ఓం, తత్సత్

శ్రీ రుక్మిణీ పాండురంగార్పణమస్తు.

ఆనంద భారతి పవర్ ప్రెస్, మదరాసు-1. 4-4-83 4000

# కుట్టుపని స్వబోధిని

(ఉదాహరణలతో పెక్కు చిత్రపటములు కలవు)

దేశము అభివృద్ధి పొందవలయు ననిన, పరిశ్రమలు అభివృద్ధి పొందవలయును. మన దేశములో పెక్కు పరిశ్రమలు అభివృద్ధి పొందవలసి యున్నది. అట్టి పరిశ్రమలలో 'కుట్టుపని' ఒకటి. దుస్తులు శరీరమునకు ఒక విధమైన అందమును అలంకారమును కలుగజేయును. అట్టి అందము గుడ్డను కత్తిరించుట కుట్టుటలో వచ్చును. ఏయే దుస్తులకు కొలతలు ఏవిధముగ తీసుకొనవలయునో, ఏవిధముగ కత్తిరించవలయునో, ఏవిధముగ కుట్టవలయునో కుట్టుపనియందు తీసుకొనవలసిన జాగ్రత బాడీలు, వివిధ రకముల జాకెట్లకు డిజైను మెడలు కత్తిరించు విధము లేసులు అతికించి కుట్టుట, వివిధ రకముల ఫ్రాకులు, బనియనులు, షర్టులు, స్లేకు షర్టులు, కోట్లు, బుష్‌కోట్లు, లాల్చీలు, ఫేంటులు, నిక్కర్లు, డ్రాయర్లు మొదలగు అనేక రకముల దుస్తులు కుట్టు విధానములు ఆధునిక పద్ధతులవలంబించి వ్రాయబడెను. కుట్టుపని నేర్చుకొనువారికిని, ఇదివరలో నేర్చుకొని నూతన విధానములను తెలుసుకొన దలచినవారికిని ముఖ్యముగ చదువ దగినది.

నూతన పద్ధతిలో సమస్త దుస్తులు కుట్టు విధానము విపులముగ వ్రాయబడెను.

అట్టబైండు వెల 10-00